ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -157 | పేజీలు - 8 | వెల - 03/- | శుక్రవారం 12 సెప్టెంబర్ 2025

# ప్రభుత్వ విజయాల్లో కలెక్టర్లదే కీలక పాత్ర

**సీఎం అంటే కామన్ మ్యాన్ ... మీరూ అదే పాటించండి: సీఎం చంద్రబాబు**

**ప్రభుత్వ విజయానికి మీరే కీలకం**

**కొత్తగా నియమితులైన జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం**

**ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేయాలని సూచన**

రాష్ట్ర పరిపాలనలో నూతనోత్సాహం నింపే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక అడుగులు వేస్తున్నారు. జిల్లా స్థాయి అధికార యంత్రాంగాన్ని పరుగులు పెట్టించేలా కొత్త కలెక్టర్లకు నేడు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ విజయానికి కలెక్టర్లే కీలకమని, వారు



# ఏపీ లిక్కర్ స్కాంలో సిట్ ముమ్మర దర్యాప్తు

**జగన్ సన్నిహితుడైన నర్రెడ్డి సునీల్ రెడ్డి కంపెనీల్లో సోదాలు**

**అమరావతి,,సెప్టెంబర్ 11, రిపబ్లిక్ న్యూస్ :** ఏపీ లిక్కర్ స్కాంలో సిట్ అధికారులు ముమ్మ రంగా దర్యాప్తు చేస్తున్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సన్నిహితుడైన నర్రెడ్డి సునీల్ రెడ్డి కంపెనీల్లో సిట్ అధికారులు సోదాలు చేపట్టారు. సునీల్ రెడ్డికి చెందిన పది కంపెనీల్లో సోదాలు జరుగుతున్నాయి. పది కంపెనీలకు గానూ ఐదు కార్యాలయాల్లో సిట్ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. హైదరాబాద్, విశాఖపట్న ంల్లోని ఐదు కార్యాలయాల్లో సోదాలు నిర్వహిస్తు న్నారు. బంజారాహిల్స్ రోడ్ నెంబర్-3 -స్నేహ హౌస్, బంజారాహిల్స్ - రోడ్ నెంబర్ - 2- సాగర్ సొసైటీ-, కాటేదాన్ - రాజేందర్ నగర్, ఖైరతాబాద్ - కమలాపురి కాలనీ - ఫేజ్ వన్‌లో ఉన్న కార్యాలయాల్లో సోదాలు చేస్తున్నారు. వాల్తేర్ రోడ్ - వెస్ట్ వింగ్ - విశాఖపట్నంలో ఉన్న మరో కార్యాలయంలో సోదాలు జరుగుతున్నాయి. హైదరాబాద్ - విశాఖ




పట్నంల్లో ఏక కాలంలో సోదాలు నిర్వహి స్తున్నారు సిట్ అధికారులు . హైదరాబాద్‌లోని 8 కంపెనీలకు గానూ 4 కార్యా లయాలు, విశాఖపట్నంలోని రెండు కంపెనీల్లో ఒక కార్యాలయం ఏర్పాటు- చేసుకున్నారు సునీల్ రెడ్డి. ఆర్ ఆర్ గ్లోబల్ ఎంటర్ ప్రైజెస్, గ్రీన్ స్మార్ట్ ఇన్‌ఫ్రా కాన్, గ్రీన్ -టె-క్ మిగతాది 2లో...



# నేపాల్ నుంచి విశాఖ చేరుకున్న ప్రత్యేక విమానం

**విమానాశ్రయంలో స్వాగతం పలికిన ప్రజాప్రతినిధులు**

**రెండురోజులుగా వారిని రప్పించే ఏర్పాట్లలో లోకేశ్**

**మంత్రుల పనితీరును అభినందించిన సిఎం**



విశాఖపట్టణం/అమరావతి,సెప్టెంబర్11(ఆర్ఎన్ఎ): మంత్రి నారా లోకేశ్ చొరవతో ఏపీ వాసులు నేపాల్ నుంచి విశాఖ చేరుకున్నారు. ఏపీ ప్రభుత్వం ఏర్పాటు- చేసిన ప్రత్యేక విమానంలో 145 మంది ఖాట్మండ్ విమానాశ్రయం నుంచి విశాఖ చేరుకున్నారు. వీరిలో ఉత్తరాంధ్రకు చెందిన వారు 105 మంది కాగా,మిగతాది 2లో...

# ఐసిస్ ఉగ్రకుట్ర భగ్నం...

**తెలంగాణ సహా నాలుగు రాష్ట్రాల్లో అరెస్టులు**

**రసాయన ఆయుధాల తయారీలో**

**నిపుణులైన ఐదుగురు అరెస్ట్**

**అరెస్టయిన వారిలో తెలంగాణ వ్యక్తి కూడా**

**పాకిస్థాన్ నుంచి హ్యాండ్లర్ల ఆదేశాలు**

**'ఖిలాఫత్' మోడల్‌తో యువతను ఆకర్షిస్తున్న ముఠా**

**,సెప్టెంబర్ 11, రిపబ్లిక్ న్యూస్ :**
దేశంలో విధ్వంసం సృష్టించేందుకు ఐసిస్ ఉగ్రవాద సంస్థ పన్నిన భారీ కుట్రను భద్రతా బలగాలు భగ్నం చేశాయి. రసాయన ఆయుధాల తయారీలో నైపుణ్యం కలిగిన ఐదుగురు అనుమానిత ఉగ్రవాదులను అరెస్ట్ చేశాయి. మిగతా 2లో...



# బిల్లుల ఆమోదంలో గవర్నర్, రాష్ట్రపతిలకు నిర్దిష్ట గడువు

**కేసులో ముగిసిన విచారణ..**
**తీర్పు రిజర్వ్ చేసిన సుప్రీం**



న్యూఢిల్లీ,: **సెప్టెంబర్ 11 (జర్నలిస్టు జర్నీ న్యూస్):** పెండింగ్ బిల్లులపై గవర్నర్, రాష్ట్రపతి నిర్ణీత సమయం లోపు ఆమోదం తెలపాలంటూ జరిగిన విచారణపై సుప్రీంకోర్టు తన తీర్పును గురువారం రిజర్వ్ చేసింది. ఈ అంశంపై దాదాపు 10 రోజులపాటు- సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ చేపట్టింది. అనంతరం ఈ కేసులో తుది తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు- ప్రకటించింది. రాష్ట్రపతి కానీ, గవర్నర్లు కానీ బిల్లులు ఆమోదించకుండా పెండింగ్‌లో పెడితే.. మిగతా 2లో...

# కేటీఆర్‌కు ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ పురస్కారం

ప్రతిష్ఠాత్మక 'గ్రీన్ లీడర్‌షిప్ అవార్డు 2025'కు ఎంపిక

**పర్యావరణ పరిరక్షణ కృషి చేశారంటూ పురస్కారం**

**అమెరికాలోని న్యూయార్క్‌లో జరగనున్న అవార్డు ప్రదానోత్సవం**

2లో.



# కొత్త కలెక్టర్లు

**రాష్ట్ర వ్యాప్తంగా 12 జిల్లాల కలెక్టర్ల బదిలీ**

**పలు జిల్లాలకు కొత్త కలెక్టర్ నియామకం**

# భవిష్యత్ కు అనుగుణంగా రైల్వే ప్రాజెక్టులు

**రైల్వే పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయండి**

**కొత్త లైన్లకు అవసరమైన భూసేకరణకు సిద్ధం**

**శంషాబద్ అమరావతి మధ్య గ్రీన్ కారిడార్**

హైదరాబాద:,**సెప్టెంబర్ 11, రిపబ్లిక్ న్యూస్ :**పెండింగ్‌లో ఉన్న రైలు ప్రాజెక్టులు, లైన్లను వేగవంతంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మిగతాది 2లో...



# ఛత్తీస్‌ఘడ్‌లో మరోమారు భారీ ఎన్‌కౌంటర్

**పదిమంది మావోల మృతి**

**ఖమ్మం,సెప్టెంబర్ 11, రిపబ్లిక్ న్యూస్ :** ఛత్తీస్‌గఢ్‌లో మరోమారు భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. గరియాబంద్ జిల్లాలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు చోటు- చేసుకున్నాయి. ఈ కాల్పుల్లో మావోయిస్టు కేంద్ర కమిటీ- సభ్యుడు మనోజ్ అలియాస్ మోదెం బాలకృష్ణ సహా 10 మంది మావోయిస్టులు మృతి చెందారు. మృతుల్లో ఒడిశా రాష్ట్ర కమిటీ- సభ్యుడు ప్రమోద్ యారఫ్ పాండు కూడా ఉన్నారు. సంఘటన స్థలి నుంచి మృతదేహాలతోపాటు- పెద్ద ఎత్తున ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గరియాబాద్ ఈ30, ఎస్‌టీ-ఎఫ్, కోబ్రా జవాన్లు ఆపరేషన్‌లో పాల్గొన్నారు. గరియాబంద్ ఎస్పీ నిఖిల్ రఖేచా ఎన్‌కౌంటర్‌ని పర్యవేక్షిస్తున్నారు. మిగతాది 2లో...

# ప్రభుత్వ విజయాల్లో కలెక్టర్లదే కీలక పాత్ర

తన ఆలోచనలకు అనుగుణంగా పనిచేసి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు.

**కలెక్టర్లే నా టీమ్.. ప్రజలే ప్రథమం**

రాష్ట్రంలోని 12 జిల్లాలకు కొత్త కలెక్టర్లను నియమించిన నేపథ్యంలో, గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “30 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎందరో అధికారులతో పనిచేశాను. కానీ ఈసారి కలెక్టర్ల ఎంపికకు గతంలో ఎన్నడూ లేనంతగా కసరత్తు చేశాను. ప్రజలు మనపై భారీ అంచనాలతో ఉన్నారు. వారి ఆకాంక్షలను నెరవేర్చాల్సిన బాధ్యత మనపై ఉంది. ప్రభుత్వానికి మంచి పేరు రావాలంటే మీ పనితీరే ముఖ్యం. మీరే నా టీమ్. పనిచేస్తే ప్రోత్సాహం ఉంటుంది, ఫలితాలు రాకపోతే మాత్రం ఉపేక్షించేది లేదు” అని స్పష్టం చేశారు.

“సీఎం అంటే కామన్ మ్యాన్ (సామాన్యుడు). మీరు కూడా అదే స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలి. అహంకారం, ఈగోలకు తావివ్వకుండా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలి. అన్నింటికీ నిబంధనలు, రూల్స్ అని చూడకుండా మానవీయ కోణంలో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. అప్పుడే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది” అని చంద్రబాబు హితవు పలికారు.

తన గత పాలన అనుభవాలను గుర్తుచేసుకుంటూ, “1995లో సీఎంగా ఉన్నప్పుడు చాలా కఠినంగా వ్యవహరించేవాడిని. విపత్తుల సమయంలో అధికారుల కంటే ముందు నేనే క్షేత్రస్థాయిలో ఉండేవాడిని. ఆ తర్వాత, హుద్‌హుద్ తుపాను సమయంలో విశాఖలో 10 రోజులు మకాం వేశాను. నాయకులు రిస్క్ తీసుకున్నప్పుడే మంచి ఫలితాలు వస్తాయి” అని అన్నారు.

ప్రస్తుతం సోషల్ మీడియా యుగంలో అసత్య ప్రచారాలు పెనుసవాలుగా మారాయని, వాటిని మొదటి గంటలోనే గుర్తించి వాస్తవాలను ప్రజల ముందుంచాలని కలెక్టర్లకు సూచించారు. ప్రజాప్రతినిధులకు ఇవ్వాల్సిన గౌరవం ఇస్తూ, వారు చెప్పిన అంశాల్లో మంచి చెడులను విశ్లేషించి ప్రజలకు ప్రయోజనం చేకూర్చే పనులను చేపట్టాలని ‘పొలిటికల్ గవర్నెన్స్’ ప్రాముఖ్యతను వివరించారు.

**జలవనరులపై ప్రత్యేక దృష్టి.. ప్రాజెక్టుల పూర్తికి గడువు**

ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ జలవనరుల శాఖపై ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో నీటి భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఒక్క ఏడాది వర్షాలు తక్కువగా ఉన్నా ఇబ్బందులు రాకుండా సమర్థవంతమైన నీటి నిర్వహణ చేపట్టాలని ఆదేశించారు. “గతేడాదితో పోలిస్తే వర్షపాతం తక్కువే అయినా, సమర్థ నిర్వహణతో నీటి సమస్య రానివ్వలేదు. ఇది మంచి పరిణామం” అని అన్నారు. రాష్ట్రంలోని జలాశయాల్లో ప్రస్తుతం 1,031 టీఎంసీల నీరు నిల్వ ఉందని, ఇది మొత్తం సామర్థ్యంలో 79 శాతమని అధికారులు సీఎంకు వివరించారు. రాష్ట్రంలోని 38,457 చెరువులను వీలైనంత త్వరగా నింపాలని, తద్వారా ఆయకట్టు స్థిరీకరణ సాధ్యమవుతుందని చంద్రబాబు సూచించారు.

ముఖ్యంగా, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టును రాబోయే రెండేళ్లలో పూర్తి చేయాలని లక్ష్యం నిర్దేశించారు. “ఈ ప్రాజెక్టు కోసం ఈ ఏడాది రూ.1,000 కోట్లు, వచ్చే ఏడాది మరో రూ.1,000 కోట్లు కేటాయిస్తాం. వంశధార, నాగావళి, చంపావతి నదులను అనుసంధానించి ఉత్తరాంధ్రలో శాశ్వత నీటి నెట్‌వర్క్ ఏర్పాటు చేయాలి,” అని స్పష్టం చేశారు. అదేవిధంగా, శ్రీశైలం డ్యామ్ భద్రత పనులను అత్యంత ప్రాధాన్యతతో పూర్తి చేయాలని, వెలిగొండ, వంశధార, తోటపల్లి వంటి ప్రాధాన్య ప్రాజెక్టులను వేగవంతం చేయాలని ఆదేశించారు. భూగర్భ జలాల సమాచారాన్ని రియల్ టైంలో తెలుసుకునేందుకు మూడు నెలల్లో కొత్త సెన్సర్లను ఏర్పాటు చేయాలని నిర్దేశించారు. ఈ సమీక్షలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# బిల్లుల ఆమోదంలో గవర్నర్, రాష్ట్రపతిలకు నిర్దిష్ట గడువు

(మొదటి పేజీ తరువాయి)

ఆటోమెటిక్‌గా మూడు నెలల తర్వాత అవి ఆమోదం పొందినట్లేనంటూ గతంలో సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇక ఈ తీర్పులోని అంశాలపై ఉన్నత న్యాయస్థానం రిఫరెన్స్‌ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కోరిన విషయం విదితమే. అయితే గతంలో తమిళనాడు కేసులో గవర్నర్లు నిరవధికంగా బిల్లులను పెండింగ్‌లో ఉంచే అధికారం లేదని.. నిర్దిష్ట సమయంలోగా చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ప్రస్తుతం ఈ తీర్పు ప్రకారం.. కోర్టు నిజంగా అలాంటి -టైమ్ లైన్‌లు విధించే అధికారాన్ని కలిగి ఉందా?, గవర్నర్, రాష్ట్రపతి నిర్ణయాలు న్యాయ సమీక్షకు లోబడి ఉంటాయా? అనే అంశాలపై విస్తృత చర్చ జరిగింది. వాదనల సందర్భంగా కేంద్రం తరఫు న్యాయవాది.. ఇలాంటి సమయ పరిమితులు విధించడం రాజ్యాంగ సమతుల్యతను దెబ్బ తీయవచ్చని సుప్రీంకోర్టు ధర్మాసనం ఎదుట వాదించారు. అలాగే తమిళనాడు, కేరళ, పంజాబ్ తదితర రాష్ట్రాలు మాత్రం ప్రజాస్వామ్య దేశంలో బాధ్యతగా గవర్నర్, రాష్ట్రపతి నిర్ణయాలకు సమయం అవసరమని స్పష్టం చేశాయి. అయితే ఈ తుది తీర్పులో మాత్రం సుప్రీంకోర్టు.. గవర్నర్, రాష్ట్రపతి అధికారాలపై క్లారిటీ- ఇవ్వడమే కాకుండా.. ఈ తరహా బిల్లులు నిలిపివేత పై భవిష్యత్తులో అనుసరించాల్సిన మార్గదర్శకాలపైనా స్పష్టతనిచ్చే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం ఈ అంశం దేశంలో తీవ్ర చర్చనీయాంశమైంది. అలాంటి వేళ సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ అంశంపై ఎలాంటి తీర్పు వెలువరించనుందనే అంశంపై ఇండి కూటమిలోని భాగస్వామ్య పక్షాలు ఏలుబడిలోని రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర ఉత్కంఠతతో ఎదురు చూస్తున్నాయనే చర్చ సాగుతోంది.

# నేపాల్ నుంచి విశాఖ చేరుకున్న ప్రత్యేక విమానం

(మొదటి పేజీ తరువాయి)

ఉమ్మడి చిత్తూరు, కడప జిల్లాలకు చెందిన 40 మంది ఉన్నారు. అనంతరం ప్రత్యేక విమానం విశాఖ నుంచి రేణిగుంట బయల్దేరింది. కూటమి ప్రభుత్వం ఏపీ వాసులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు- చేసింది. ప్రత్యేక బస్సులు, కార్లలో గమ్యస్థానాలకు చేర్చనున్నారు. విశాఖ విమానాశ్రయంలో ఏపీ వాసులకు.. ఎంపీ భరత్, ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణబాబు, అతిథి గజపతిరావు, వంశీకృష్ణ శ్రీనివాస్, విష్ణుకుమార్ రాజు, కోళ్ల లలిత కుమారి, కలెక్టర్ ఎం.ఎన్ హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి పలువురు అధికారులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. నేపాల్‌లో చిక్కుకున్న తెలుగువారిని సురక్షితంగా రాష్ట్రానికి తీసుకురావడంపై రెండు రోజులుగా ఆర్టీజీఎస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి మంత్రి లోకేశ్ పర్యవేక్షించారు. సచివాలయంలోని ఆర్టీజీఎస్ సెంటర్ నుంచి సహచర




మంత్రులు వంగలపూడి అనిత, కందుల దుర్గేష్‌తో కలిసి అధికారులతో వివిధ అంశాలపై చర్చించారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ అందుకు తగిన ఏర్పాట్లు- చేయాలని లోకేశ్ ఆదేశించారు. ఏపీ ప్రభుత్వం ఏర్పాటు- చేసిన ప్రత్యేక విమానం ఇప్పటికే కాఠ్‌మాండూ చేరుకుంది. ఆ విమానంలో అక్కడ చిక్కుకున్న వారు బయలుదేరారు. కూటమి ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు ఆయా విమానాశ్రయాలకు వెళ్లి రాష్ట్ర వాసులకు స్వాగతం పలకాలని మంత్రి లోకేశ్ సూచించారు. విశాఖ, తిరుపతి చేరుకున్న యాత్రికులను వారి స్వస్థలాలకు చేర్చే బాధ్యతను కూటమి ఎమ్మెల్యేలకు అప్పగించారు. వాహనాలు, ఇతర సదుపాయాలను సమకూర్చాలని మంత్రి ఆదేశించారు. ఇకపోతే నేపాల్‌లో చిక్కుకున్న తెలుగు ప్రజలను రక్షించే పని విజయవంతంగా పూర్తయిందని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. వారిని.. వారి కుటుంబాలతో క్షేమంగా కలిపారని తెలిసి సంతోషంగా ఉందన్నారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సాయం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నారా లోకేశ్ నేతృత్వంలో మంత్రులు అనిత, దుర్గేష్‌లతో కూడిన బృందం ఆర్టీజీఎస్ కేంద్రంగా ఏపీ భవన్‌ను సమన్వయం చేస్తూ చేసిన కృషిని అభినందించారు. మన ప్రజలు సురక్షితంగా తిరిగి వచ్చేలా చూడటంలో వారి అవిశ్రాంత ప్రయత్నాలు, సత్వర స్పందన ప్రశంసనీయమన్నారు.

# భవిష్యత్ కు అనుగుణంగా రైల్వే ప్రాజెక్టులు

(మొదటి పేజీ తరువాయి)

గురువారం కమాండ్ కంట్రోల్ సెంటర్లో దక్షిణ మధ్య రైల్వే అధికారులతో పాటు-, వివిధ విభాగాల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. సమావేశానికి హాజరైన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్కుమార్ శ్రీవాస్తవను ముఖ్యమంత్రి స్వాగతించారు. కొత్త ప్రాజెక్టులపై ఆయనతో ప్రత్యేకంగా చర్చించారు. సీఎంతో పాటు- ఎంపీ కడియం కావ్య, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్ అండ్ బీ స్పెషల్ సెక్రెటరీ వికాసరాజ్, సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాసరాజు, ఆర్థిక శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఈ సమావేశంలో పాల్గొన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ- నుంచి అమరావతి మీదుగా బందరు పోర్టు వరకు గ్రీన్ ఫీల్డ్ హైవేతో పాటు- అనుసంధానంగా రైల్వే లైన్ ఏర్పాటు- చేయాలని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలోని హామీ ప్రకారం హైదరాబాద్ నుంచి అమరావతికి ర్యాపిడ్ రైల్ అండ్ రోడ్డు కనెక్టివిటీ ప్రాజెక్టును కేంద్రం అమలు చేయాల్సి ఉందన్నారు. కొత్తగా ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీ- నుంచి అమరావతి మీదుగా బందర్ వరకు 12 లేన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే ఏర్పాటు- చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశామని, అందుకు సంబంధించి 300 కిలోమీటర్ల అలైన్మెంట్ ప్రతిపాదనలను కూడా రాష్ట్ర ప్రభుత్వం తయారు చేసిందన్నారు. దానికి అనుగుణంగా రైల్వే లైన్ ఏర్పాటు- చేయాలని, రైల్వే విభాగం పరిశీలనలో ఉన్న అలైన్మెంట్‌తో పాటు- రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేసిన అలైన్మెంట్లను పరిశీలించి భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని ముఖ్యమంత్రి సూచించారు. హైవే వెంట రైలుమార్గం ఉండాలని, హైవేకు ఇరువైపులా కిలోమీటర్నర దూరం వరకు ఇండస్ట్రియల్ కారిడార్ను విస్తరించాలనే ప్రతిపాదనలున్నాయని చెప్పారు. కొత్తగా అభివృద్ధి చేస్తున్న గ్రీన్ఫీల్డ్ హైవే ప్రతిపాదనలకు అనుగుణంగా హైదరాబాద్-చెన్నై, హైదరాబాద్-బెంగుళూరు హైస్పీడ్ రైలు ప్రాజెక్టుల సర్వే, అలైన్మెంట్ ప్రతిపాదనలను మరోసారి పరిశీలించాలని ముఖ్యమంత్రి రైల్వే అధికారులకు సూచించారు. హైదరాబాద్ చుట్టూ రీజనల్ రింగ్ రైల్ ఆవశ్యకతను ముఖ్యమంత్రి అధికారులకు వివరించారు. దాదాపు 362 కిలోమీటర్ల మేరకు రీజనల్ రింగ్ రోడ్డు వెంట రింగ్ రైలు ఏర్పాటు- చేయటంతో హైదరాబాద్ మహా నగరం భవిష్యత్తు స్వరూపం మారిపోతుందన్నారు. వీలైనంత తొందరగా ఈ ప్రాజెక్టును చేపట్టేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని రైల్వే అధికారులకు సీఎం సూచించారు. తెలంగాణ ఇండస్ట్రియల్ సెక్టార్ కోసం ప్రత్యేక రైల్వే లైన్ ఉండేలా ఈ కనెక్టివిటీ- ఉండాలని సీఎం అభిప్రాయపడ్డారు. వికారాబాద్- కృష్ణా కొత్త రైల్వే లైన్ పనులను వీలైనంత త్వరగా చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. దీంతో పాటు- గద్వాల-డోర్నకల్ రైల్వే లైన్ పనుల డీపీఆర్ పూర్తి చేసి వేగంగా చేపట్టాలన్నారు. వరంగల్లోనూ రైల్వే లైన్లను అభివృద్ధి చేయాలని, భూపాలపల్లి నుంచి వరంగల్ కొత్త మార్గాన్ని పరిశీలించాలని సూచించారు. కాజీపేట జంక్షన్లో ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాలని అన్నారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా హైదరాబాద్తో పాటు- వరంగల్ను అభివృద్ధి చేయాలని, అందుకు అనుగుణంగా రైల్వే ప్రాజెక్టులను చేపట్టాలని ముఖ్యమంత్రి రైల్వే అధికారులకు సూచించారు. శంషాబాద్ నుంచి చెన్నయ్ వరకు బుల్లెట్ ట్రైన్ కొత్త రైల్వే కనెక్టివిటీ- అంశాన్ని పరిశీలించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఇండస్ట్రియల్ సెక్టార్ కోసం ప్రత్యేక రైల్వే లైన్ ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. వీలైనంత తొందరగా ఈ ప్రాజెక్టును చేపట్టేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని రైల్వే అధికారులకు సీఎం సూచించారు. పెండింగ్‌లో ఉన్న రైలు ప్రాజెక్టులు, లైన్లను వేగవంతంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# రాష్ట్ర వ్యాప్తంగా 12 జిల్లాల కలెక్టర్ల బదిలీ

## పలు జిల్లాలకు కొత్త కలెక్టర్ నియామకం

**అమరావతి ,సెప్టెంబర్ 11, రిపబ్లిక్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మళ్లీ ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 12 జిల్లాల కలెక్టర్లను బదిలీ చేస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్‌గా ప్రభాకర్‌రెడ్డి, విజయనగరం కలెక్టర్‌గా రామసుందర్‌రెడ్డి నియమితులయ్యారు. తూర్పుగోదావరి- కీర్తి చేకూరి, గుంటూరు- తమీమ్ అన్సారియా, పల్నాడు - కృతిక శుక్లా, బాపట్ల - వినోద్‌కుమార్, ప్రకాశం - రాజాబాబు, నెల్లూరు -హిమాంశు శుక్లా, అన్నమయ్య జిల్లా- నిషాంత్‌కుమార్, కర్నూలు- సిరి, సత్యసాయి జిల్లా- శ్యామ్ ప్రసాద్, అనంతపురం జిల్లా కలెక్టర్‌గా ఆనంద్ నియమితుల య్యారు. ఈసారి 12 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది. ఈ మేరకు గురువారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు సోమవారం అంటే.. ఆగస్టు 8వ తేదీన రాష్ట్రంలోని 11 మంది సీనియర్ ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. మూడ్రోజుల వ్యవధిలోనే మరోమారు ఐఏఎస్ అధికారులను బదిలీ చేయడం గమనార్హం. అయితే ఈసారి ఈ బదిలీ పక్రియలో పలు జిల్లాలకు కొత్త కలెక్టర్లను నియమించింది.

# కేటీఆర్‌కు ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ పురస్కారం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు అంతర్జాతీయ స్థాయిలో ప్రతిష్ఠాత్మక పురస్కారం లభించింది. పర్యావరణ పరిరక్షణకు కేటీఆర్ కృషి చేశారంటూ, ఆయనను ‘గ్రీన్ లీడర్‌షిప్ అవార్డు 2025’కు ఎంపిక చేశారు. ఈ అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమం అమెరికాలోని న్యూయార్క్ నగరంలో ఘనంగా జరగనుంది. ఈ నెల సెప్టెంబర్ 24వ తేదీన అక్కడ నిర్వహించనున్న 9వ ‘ఎన్‌వైసీ గ్రీన్ స్కూల్ కాన్ఫరెన్స్’ వేదికగా కేటీఆర్‌కు ఈ పురస్కారాన్ని అందజేయనున్నారు. పర్యావరణ పరిరక్షణ, హరిత విధానాల అమలులో కేటీఆర్ గతంలో మంత్రిగా ఉన్నప్పుడు చొరవ చూపారని ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ పురస్కారం కేటీఆర్‌కు వ్యక్తిగతంగానే కాకుండా, తెలంగాణలో పర్యావరణ పరిరక్షణకు జరిగిన ప్రయత్నాలకు లభించిన అంతర్జాతీయ గుర్తింపుగా పలువురు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఐసిస్ ఉగ్రకుట్ర భగ్నం..

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ, ఢిల్లీ, మధ్యప్రదేశ్, ఝార?ండ్ రాష్ట్రాల్లో ఏకకాలంలో నిర్వహించిన సంయుక్త ఆపరేషన్‌లో ఈ స్లీపర్ సెల్ గుట్టు రట్టయింది. ఈ ముఠా పాకిస్థాన్ లోని తమ హ్యాండ్లర్ల నుంచి ఆదేశాలు అందుకుంటున్నట్లు అధికారులు గుర్తించారు. అధికార వర్గాలు వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ ఉగ్రవాద ముఠా ‘ఖిలాఫత్’ నమూనాను అనుసరిస్తోంది. ఒక ప్రాంతాన్ని ఆక్రమించుకుని, అక్కడి నుంచి జిహాద్ కార్యకలాపాలు సాగించడమే ఈ మోడల్ ఉద్దేశం. యువతను ఉగ్రవాదం వైపు ఆకర్షించడం, బాంబులు తయారుచేయడం, ఆయుధాలు సమకూర్చుకోవడం వంటి పనులను ఈ ముఠా సభ్యులు చూసుకుంటున్నారని తెలిసింది. అరెస్టయిన వారిలో ఇద్దరిని ఢిల్లీలోని నిజాముద్దీన్ రైల్వే స్టేషన్‌లో అదుపులోకి తీసుకున్నారు. ముంబైకి చెందిన అఫ్తాబ్, అబు సుఫియాన్‌గా వీరిని గుర్తించారు. మధ్యప్రదేశ్‌లోని రాజ్‌గఢ్‌లో కమ్రాన్ ఖురేషిని, తెలంగాణలో హుజైఫ్ యెమెన్‌ను అరెస్ట్ చేశారు. ఈ ముఠా నాయకుడిగా భావిస్తున్న అషార్ డానిష్‌ను ఝార?ండ్‌లోని రాంచీలో పట్టుకున్నారు. ఇంగ్లీష్‌లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన డానిష్... ‘గజ్వా’ అనే కోడ్ పేరుతో కార్యకలాపాలు సాగిస్తున్నాడు. ఈ ఏడాది జనవరిలో రాంచీకి వచ్చిన అతను, ఒక లాడ్జిలో విద్యార్థి ముసుగులో తలదాచుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. అనుమానితుల నుంచి భారీ ఎత్తున రసాయనాలు, ఆయుధ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. హైడ్రోక్లోరిక్ యాసిడ్, నైట్రిక్ యాసిడ్, సల్ఫర్ పౌడర్ వంటి ప్రమాదకర రసాయనాలతో పాటు ఒక పిస్టల్, ల్యాప్‌టాప్, మొబైల్ ఫోన్, బేరింగులు, డిజిటల్ పరికరాలు వారి వద్ద లభించాయి. డానిష్‌కు రసాయన ఆయుధాల తయారీలో ప్రత్యేక నైపుణ్యం ఉందని, వీరంతా ఏదో ఒక భారీ దాడికి ప్రణాళిక రచించి ఉంటారని అధికారులు భావిస్తున్నారు. సోషల్ మీడియా ద్వారా పాకిస్థాన్ లోని హ్యాండ్లర్లతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది.

# ఏపీ లిక్కర్ స్కాంలో సిట్ ముమ్మర దర్యాప్తు

(మొదటి పేజీ తరువాయి)

ఇంజనీరింగ్ సిస్టమ్స్, శేఖర్ ఫౌండేషన్, గ్రీన్ -టె-ల్ ఎంటర్ ప్రైజెస్, గ్రీన్ కార్ట్ మీడియా, వయోలేటా ఫర్నిచర్స్, గ్రీన్ స్మార్ట్, జెన్సిస్ పెట్రో కెమికల్స్ అండ్ లాజిస్టిక్స్, గ్రీన్ ఫ్యూయల్స్ గ్లోబల్ ట్రేండింగ్ కంపెనీలు నిర్వహిస్తున్నారు సునీల్ రెడ్డి. ప్రైవేట్ లిమి-టె-డ్, రర, ఫౌండేషన్ హోదాల్లో సునీల్ రెడ్డి కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు. సునీల్ రెడ్డి కంపెనీల్లో సిట్ అధికారులు సోదాలు చేస్తుండటంతో కీలక ఆధారాలు లభ్యమయ్యే అవకాశాలు ఉన్నాయి.

# రాజమండ్రి సెంట్రల్ జైలు వద్ద లొంగిపోయిన మిథున్

● ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు కోసం తాత్కాలిక బెయిల్

**రాజమండ్రి,,సెప్టెంబర్ 11, రిపబ్లిక్ న్యూస్ :** ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో నిందితుడిగా ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎంపీ మిథున్ రెడ్డి రాజమండ్రి సెంట్రల్ జైల్లో సరెండర్ అయ్యారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓట- హక్కు వినియోగించుకునేందుకు విజయవాడలోని ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానం ఇచ్చిన ఆరు రోజుల మధ్యంతర బెయిల్ గడువు పూర్తి కావడంతో సెంటర్ జైల్లో సరెండర్ అయ్యారు మిథున్ రెడ్డి.. ఏసీబీ కోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు గురువారం రాజమండ్రి సెంట్రల్ జైల్లోకి వెళ్లి సరెండర్ అయ్యారు..సంచలనంగా మారిన ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్ట్ అయిన ఎంపీ మిథున్ రెడ్డి.. ఇప్పటికే 47 రోజులు రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ లో ఉన్నారు. ఇక, ఏసీబీ ఇచ్చిన రిమాండ్ గడువు కూడా శుక్రవారంతో ముగియనున్నది. ఈ నేపథ్యంలో రేపు విజయవాడలోని ఏసీబీ కోర్టులో మిథున్‌రెడ్డిని హాజరుపర్చనున్నారు పోలీసులు.. దీని కోసం ఉదయం ఏడు గంటలకు రాజమండ్రి సెంట్రల్ జైలు నుండి ఎంపీ మిథున్ రెడ్డిని పోలీస్ ఎస్కార్ట్ తో రోడ్డు మార్గం ద్వారా విజయవాడకు తీసుకెళ్లనున్నారు పోలీసులు.. కాగా, ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థి రాధాకృష్ణన్‌కు మద్దతు తెలిపింది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.. అయితే సెప్టెంబర్ 9న జరిగిన ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటేసుందుకు బెయిల్ ఇవ్వాలంటూ ఎంపీ మిథున్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేయగా.. ఏసీబీ కోర్టు ఐదు రోజులు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది.

# గ్రూప్-1పై సవాల్ చేయనున్న టిజి పిఎస్‌సి

**హైదరాబాద్,: ;సెప్టెంబర్ 11, రిపబ్లిక్ న్యూస్ ;॥**గ్రూప్-1 పరీక్షపై తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. గ్రూప్-1 మెయిన్స్ ఫలితాలను రద్దు చేస్తూ తెలంగాణ హైకోర్టు తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. అయితే హైకోర్టు తీర్పుపై అప్పీల్‌కు వెళ్లేందుకు నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సింగిల్ బెంచ్ తీర్పును డివిజన్ బెంచ్‌లో సవాల్ చేయనున్నట్లు- తెలుస్తోంది. వారం రోజుల్లో పిటిషన్ దాఖలు చేసే అవకాశం ఉన్నట్లు- సమాచారం. రీవాల్యుయేషన్ చేస్తే టెక్నికల్ సమస్యలు వస్తాయని అభిప్రాయం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో సింగల్ బెంచ్ తీర్పు కాపీపై లీగల్ టీ-మ్ గ్రౌండ్స్ ప్రిపేర్ చేస్తోంది. గ్రూప్-1 నియామకాల్లో లోపాలు లేవని ÷ుఏ÷ూఈ వాదించడానికి సిద్ధం అయ్యింది.

ప్రజా రిపబ్లిక్

శుక్రవారం 12 సెప్టెంబర్ 2025

# ఊదరగొట్టడానికే సూపర్ సిక్స్ సభ ఏర్పాటు

## కుట్రలు కుతంత్రాలు చంద్రబాబు నైజం -సంక్షేమ పథకాలు అమలులో జగన్ వైనం

**అనంతపురం సంక్షేమం, సెప్టెంబర్ 11, (రిపబ్లిక్ న్యూస్):** అనంతపురంలో కూటమి పార్టీలు కలిసి ఆర్భాటంగా సూపర్ సిక్స్ %-% సూపర్ హిట్ పేరుతో ఊదరగొట్టడానికి సభను నిర్వహించారని జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. పార్టీల పరంగా సభ జరిగితే గతంలో ఎన్నడూ లేని విధంగా ఏకంగా కలెక్టర్లు, అధికారులంతా వారం రోజుల నుంచి కంట్రోల్ రూంలు ఏర్పాటు చేసి రాజకీయ పార్టీల సభకు జనసమీకరణ చేశారన్నారు.ఐఏఎస్‌లు స్వతంత్రంగా వ్యవహరించాలి. కానీ చంద్రబాబు పాలనలో ఐఏఎస్‌లు.. అయ్యా..ఎస్‌లుగా మారిపోయానీ ఎద్దేవా చేశారు.ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ సహా 143 హామీలు ఇచ్చారు. 15 నెలల్లో సూపర్ సిక్స్ హామీలు అమలు చేశామని నిన్న సభలో చంద్రబాబు చెప్పడం హాస్యాస్పదం

నిజంగా పథకాలన్నీ అమలు చేసి ఉంటే తప్పట్లు కొట్టండి అంటూ అడుక్కోవడం ఎందుకనీ విమర్శించారు.

అనంతరం వైఎస్ జగన్ హయాంలో అమలు చేసిన అమ్మఒడి పథకాన్ని తల్లికి వందనం.. రైతు భరోసాను అన్నదాత సుఖీభవగా చంద్రబాబు మార్చుకున్నారు. నిజంగా హామీలు అమలు చేశామో లేదో చంద్రబాబు ఆత్మపరిశీలన చేసుకోవాలి.

పథకాల పేరు చెప్పి చేతులెత్తండి.. సూపర్ హిట్ అని చెప్పండి అంటూ చంద్రబాబు నిన్న ప్రాథేయపడ్డారు

సూపర్ సిక్స్‌లో ఉన్న 20 లక్షల ఉద్యోగాల కల్పన, రూ.3 వేల నిరుద్యోగ భృతి ఎంత మందికి ఇచ్చారు. నిరుద్యోగ భృతి ఎంత మందికి వచ్చిందో చేతులెత్తండి అని చంద్రబాబు సభలో ఎందుకు అడగలేదు.ఆడబిడ్డ నిధి కింద ప్రతి నెలా రూ.1500 రూపాయలు ఎంత మందికి వచ్చిందో చేతులెత్తండి అని ఎందుకు అడగలేదు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు 50 ఏళ్లకే పింఛన్ ఎంత



మందికి వస్తోందో చేతులెత్తండి అని ఎందుకు అడగలేదు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.వైఎస్ జగన్ హయాంలో 66 లక్షల మందికి పింఛన్లు ఇచ్చారు. కూటమి అధికారంలోకి వచ్చాక 15 నెలల్లో 4 లక్షల పింఛన్లకు కోత పెట్టారు. హంద్రీనీవా, గాలేరు నగరికి పునాదులు వేసి గంప మట్టి కూడా తీయని చరిత్ర చంద్రబాబుది. హంద్రీ నీవాను 40 టీఎంసీల నుంచి 5 టీఎంసీలకు కుదించి రాయలసీమకు ద్రోహం చేసింది చంద్రబాబు.వైఎస్ రాజశేఖర్ రెడ్డి అధికారంలోకి వచ్చాక 40 టీఎంసీలకు మార్చి హంద్రీనీవా 90 శాతం పూర్తి చేశారని తెలియజేశారు.

**మీరు రాయలసీమ ద్రోహులు కాదా? మీరు రాయలసీమను రతనాల సీమ చేస్తారా?**

వైఎస్ రాజశేఖరరెడ్డి హంద్రీనీవా పనులు ప్రారంభించడంతోనే గొల్లపల్లికి నీళ్లు వచ్చాయి. గొల్లపల్లికి నీరు వచ్చాయి కాబట్టే అక్కడ కియా వచ్చిందన్నారు. జిల్లాకు 2012 నుంచి హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలు వస్తున్న విషయం వాస్తవం కాదా.. అనంతపురం జిల్లా ఇప్పుడు సస్యశ్యామలం అయిందన్నా..ఫ్రూట్ బౌల్ ఆఫ్ ఏపీగా మారిందన్నా.. అది వైయస్ఆర్ కృషి ఫలితమే నని తెలిపారు.వైఎస్ రాజశేఖరరెడ్డి చేపట్టిన హంద్రీనీవా, గాలేరు నగరి ప్రాజెక్టులను తానే చేశానని చంద్రబాబు చెప్పుకోవడం విడ్డూరమన్నాడు.హంద్రీనీవాపై నిర్మించిన జీడిపల్లి, గొల్లపల్లి, శ్రీనివాసపురం, అడివిపల్లి రిజర్వాయర్లు అన్నీ వైయస్సార్‌గారి ఘనత. అవన్నీ ఆయన హయాంలోనే పూర్తయ్యాయన్నారు.నిన్న సభలో చంద్రబాబు నిస్సిగ్గుగా.. నిర్భయంగా అపద్ధాలు చెప్పారు. 47 ఏళ్ల రాజకీయ జీవితంలో చంద్రబాబువి అన్ని అపద్ధాలే.వైఎస్ జగన్‌ది దృతరాష్ట్ర కౌగిలి కాదు..! చంద్రబాబుదే దృతరాష్ట్ర కౌగిలి. ఈ రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఏమయిపోతోందో తెలుసా? ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి సూపర్ సిక్స్ కాదు కదా.. సింగల్ రన్ కూడా కొట్టలేదు.

**నమ్మించి మోసం చేయడంలో చంద్రబాబు ఎప్పుడూ సూపర్ హిట్టే..!**

4 లక్షల మందికి పైగా పెన్షన్లు ,బెల్ట్ షాపులు,ఇసుక దందా, మట్టి దందా ,ప్రతిపక్ష నేతలపై కేసులు, సోషల్ మీడియాపై ఉక్కుపాదం, మహిళలు, చిన్నారులపై అత్యాచారాలు, పేదలకు రెండు సెంట్ల స్థలం ,వాలంటీర్ల వేతనం 5 వేల నుంచి రూ.10 వేలు ,వైసీపీ హయాంలో ఇంటింటికీ వెళ్తున్న రేషన్ వ్యవస్థను రద్దు చేసి మళ్లీ రేషన్ దుకాణాల వద్ద క్యూ ,సంపద సృష్టిస్తా.. ఆదాయం పెంచుతా అంటూ 15 నెలల్లో రూ.2 లక్షల కోట్లు అప్పులు , ఎన్నికల సమయంలో కరెంట్ చార్జీలు పెంచనని చెప్పి ఇప్పుడు విద్యుత్ చార్జీలు , ఏ పంటకూ గిట్టుబాటు ధర , మీ వెర్రిచేష్టలతో రెడ్‌బుక్ రాజ్యాంగం , మెడికల్ కళాశాలలను ప్రైవేట్‌పరం చేయడంలో , ఆరోగ్యశ్రీని అనారోగ్యశ్రీగా మార్చడంలో సూపర్ హిట్ అని విమర్శించారు. కుట్రలు, కుతంత్రాలు, అసత్యాలతో మూడు సార్లు సీఎంగా గడిపారు. ఇప్పుడూ అదే పరిస్థితి ఉందన్నారు.

# కూటమితో సంక్షేమం ఫలించినందుకే సూపర్ సిక్స్ సభను సూపర్ డూపర్ హిట్ చేశారు

## రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే దగ్గుపాటి -ప్రజలను మభ్య పెట్టేందుకే వైసీపీ విష ప్రచారం

**అనంతపురం (రామ్ నగర్ ), సెప్టెంబర్ 11,(రిపబ్లిక్ న్యూస్):** కూటమి ప్రభుత్వంలో పేద ప్రజలకు సంక్షేమాన్ని అందించి సక్సెస్ అయిన నేపథ్యంలో కూటమితో సంక్షేమం ఫలించినందుకే సూపర్ సిక్స్ సభను సూపర్ డూపర్ హిట్ చేశారని పల్లా శ్రీనివాసరావు, దగ్గుబాటి ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్-సూపర్ హిట్ సభ విజయవంతమైన నేపథ్యంలో హెూటల్ మాసినేని గ్రాండ్ లో ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, టిడిపి అధ్యక్షులు, కూటమి నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీలు బికే పార్థసారథి, అంబికా లక్ష్మీనారాయణ, ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, అమిలినేని సురేంద్రబాబు, ఎమ్మెస్ రాజు, బండారు శ్రావణి శ్రీ, పల్లె సింధూర రెడ్డి, ఉమ్మడి జిల్లా టీడీపీ అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్, వడ్డే అంజనప్ప, ఎడిసిసి చైర్మన్ ముంటిమడుగు కేశవ్ రెడ్డి, టిడిపి నాయకులు ఆలం నరసానాయుడు, శ్రీధర్ చౌదరి, బిజెపి జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్, టిడిపి రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ బివి వెంకటరాముడు కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ తాము ఊహించిన దానికన్నా



సభ ఇంకా గ్రాండ్ సక్సెస్ అయిందన్నారు. తాము 2లక్షల వరకు జనం అంచనా వేశామని.. కానీ 3లక్షలకు పైగా జనం వచ్చారన్నారు. ఇంతలా జనం తరలి రావడం వెనుక టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల నాయకుల కృషి ఉందన్నారు. సూపర్ సిక్స్ హామీలు అమలయ్యాయి కాబట్టి ప్రజలు కూడా భారీ స్థాయిలో తరలివచ్చారన్నారు. ప్రజల్లో తమ ప్రభుత్వం పై విశ్వాసం పెరిగిందని.. అందుకే జనం వస్తున్నారన్నారు. సాధారణంగా ఒక పార్టీ ఏదైనా హామీలు ఇచ్చి అధికారంలోకి వస్తే.. ఐదేళ్లలో నెరవేర్చడం చూస్తుంటాం.. కానీ మా కూటమి ప్రభుత్వం మాత్రం తొలి ఏడాదిలోనే ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి ప్రజల ముందుకొచ్చామన్నారు. 2029 ఎన్నికలే లక్ష్యంగా ముందుకు సాగుతామని పల్లా శ్రీనివాసరావు అన్నారు. ప్రజలు మమ్మల్ని ఇంతలా ఆదరిస్తుంటే.. వైసీపీ నాయకులు మాత్రం.. ప్రభుత్వ సంక్షేమ పథకాలు రావని బెదిరించి ఈ సభకు తాము తీసుకొచ్చామని విష ప్రచారం చేస్తున్నారన్నారు. బెదిరించి వందమందిని తీసుకురావచ్చు కానీ లక్షలాది మంది ప్రజలు ఎలా వస్తారని ప్రశ్నించారు. ఈ సభను దిగ్విజయం చేసిన మూడు పార్టీల నాయకులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. జగన్ అధికారంలో ఉండగా ఒక్కసారైనా ప్రజల్లోకి వచ్చారా.. అని నిలదీశారు. ప్యాలెస్‌లో ఉంటూ ఫేక్ ప్రచారాలు చేశారన్నారు. ఇప్పుడు కూడా అమరావతి, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్, రైతుల విషయాల్లో అసత్యాలు ప్రచారం చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జనం మధ్య ఉండే నాయకుడని... ఈ ప్రచారాన్ని ఎవరూ నమ్మరని పల్లా శ్రీనివాసవరావు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, మాజీ మేయర్ స్వరూప, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి గాజుల ఆదెన్న, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, జనసేన నాయకులు అంకె ఈశ్వరయ్య కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బెదిరింపులు, తరలింపులు వైసీపీ నాయకులకు తెలిసిన విద్య

**మాపై నమ్మకం, విశ్వాసం, కృతజ్ఞతతో జనం తరలివచ్చారు**

**సూపర్ సిక్స్ సభ సక్సెస్ పై ఎమ్మెల్యే పరిటాల సునీత**

**వైసీపీ నాయకుల ప్రచారంపై మండిపడ్డ ఎమ్మెల్యే సునీత**

**ప్రకాష్ రెడ్డి నీకు చంద్రబాబు గురించి మాట్లాడే స్థాయి లేదు**

**జిల్లాపై వరాలు కురిపించినందుకు సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు**



**అనంతపురం (రాప్తాడు), సెప్టెంబర్ 11, (రిపబ్లిక్ న్యూస్):** ప్రజల్ని బెదిరించడం.. భయపెట్టి సభలకు తరలించుకోవడం వైసీపీ నాయకులకు తెలిసిన విద్య అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆమె టీడీపీ నాయకులతో కలిసి సూపర్ సిక్స్ సభ విజయవంతం గురించి మీడియాతో మాట్లాడారు. రాప్తాడు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున ఈ సభకు తరలి రావడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు వారం రోజుల పాటు శ్రమించి.. ఈ సభను విజయవంతం చేశారన్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి జనం తరలిరావడంతో మా పార్టీలో కూడా ఒక ఆనందం కనిపిస్తోందన్నారు. సభలో పరిటాల శ్రీరామ్ చొరవతో లక్షన్నర మందికి బిస్కెట్లు, పండ్లు, వాటర్ బాటిల్ అందజేయడాన్ని ఆమె అభినందించారు. సుమారు 3లక్షల మందికి పైగా జనం సభకు వచ్చి తమ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులకు మద్దతు పలికారన్నారు. ఇది సూపర్ సిక్స్ పై కనిపించిన ఆనందం మాత్రమే కాదని.. తమ ప్రభుత్వం రాష్ట్రంలో చేస్తున్న అన్ని అభివృద్ధి కార్యక్రమాలకు తమ మద్దతు తెలియజేయడమన్నారు. సభ ఇంత సక్సెస్ అయితే గ్రామాల్లో బెదిరించి సభలకు తరలించారని వైసీపీ నాయకులు గ్లోబల్స్ ప్రచారం చేస్తున్నారన్నారు. గతంలో మీ సిద్ధం సభలకు జనాన్ని ఏ విధంగా తరలించారో ప్రజలందరికీ తెలుసునన్నారు. ఎన్నికల కోసం జనాన్ని ఇబ్బంది పెట్టి, పథకాలు రావని బెదిరించి ఆ రోజు సభలు చేసుకున్నారన్నారు. ఈ రోజు ఎన్నికలు లేవు.. అయినా తాము బాధ్యతగా ఇచ్చిన హామీలను నెరవేర్చామని చెప్పేందుకే ఈ సభ నిర్వహించామన్నారు. ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాలు అందుకుంటున్న జనం.. తాము స్వచ్ఛంధంగా సభకు వస్తామని చెప్పారన్నారు. ముఖ్యంగా మహిళలు భారీ స్థాయిలో ఈ సభకు వచ్చి.. తమ సంతోషాన్ని పంచుకున్నారన్నారు. సభ జరుగుతున్నంత సేపు మహిళల్లో చెప్పలేని ఉత్సాహం కనిపించిందన్నారు. ఇదే వేదిక మీద ఆటో డ్రైవర్లకు 15వేల ఆర్థిక సాయం ప్రకటించడంపై కూడా ఆమె హర్షం వ్యక్తం చేశారు. తోపు ప్రకాష్ రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు గురించి ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు జిల్లాకు ఎందుకొస్తున్నారని అడిగారని.. ఆయన బుధవారం నాటి సభలో జిల్లా పై వరాల జల్లు కురిపించారన్నారు. అత్యంత కీలకమైన పేరూరు, బీటీపీ ప్రాజెక్టులను ఈ ఏడాదిలోనే చేపడుతామని చెప్పిన విషయాన్ని ప్రస్తావించారు. ఇది జిల్లా రైతులకు చాలా సంతోషం కలిగించే అంశం అన్నారు. జిల్లా అభివృద్ధి కోసం బ్లూ ప్రింట్ రెడీ చేసామని చెప్పడంతో పాటు రాయలసీమలో నీటి సమస్య తీర్చే విధంగా ప్రాజెక్టులన్నీ చేపడుతున్నామన్నారు. మా పై విమర్శలు చేసే ముందు అసలు మీ పార్టీ ఉణికి ఎక్కడ ఉందో ఒకసారి చూసుకోవాలన్నారు. మరోసారి చంద్రబాబు గురించి మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు పవన్ కళ్యాణ్ అచ్చం నాయుడు లను బావిలో దూకమంటూ చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. బావిలో దూకాల్సింది వారు కాదని.. నువ్వు దూకితే రాష్ట్రానికి పట్టిన దరిద్రం పోతుందన్నారు. సూపర్ సిక్స్ హామీలు అమలు చేయడంతో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే సునీత అన్నారు.

# కేంద్ర మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన పయ్యావుల



**అనంతపురం (ప్రతినిధి), సెప్టెంబర్ 11, (రిపబ్లిక్ న్యూస్):** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కి తిరుపతిలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఘన స్వాగతం పలికారు. అనంతరం మూడు రోజుల తిరుమల, తిరుపతి పర్యటన నిమిత్తం బుధవారం తిరుపతి జిల్లా రేణిగుంట విమానాశ్రయానికి వచ్చిన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ గారిని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, టి.టి.డి బోర్డు మెంబెర్ భానుప్రకాష్, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట రెవిన్యూ డివిజనల్ అధికారులు భానుప్రకాశ్ రెడ్డి, కిరణ్మయి, డిఎస్పి తదితరులు పాల్గొన్నారు.

# “డయేరియా కేసులపై అప్రమత్తంగా ఉన్నాం : మంత్రి నారాయణ”




**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, సెప్టెంబర్11 (రిపబ్లిక్ న్యూస్)** విజయవాడ న్యూ రాజరాజేశ్వరి పేటలో డయేరియా కేసులపై పూర్తి అప్రమత్తంగా ఉన్నామని, బాధితులందరికీ మెరుగైన వైద్యం అందిస్తున్నామని రాష్ట్ర మునిసిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. డయేరియాతో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని, ప్రజలు వదంతులు నమ్మరాదని స్పష్టం చేశారు. గురువారం మంత్రి నారాయణ ప్రభావిత ప్రాంతాల ను పరిశీలించి, కలెక్టరేట్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అధికారులతో సమీక్ష నిర్వహించారు. కుళాయి నీటి సరఫరాను తాత్కాలికంగా ఆపి, ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే ఇంటింటి సర్వే చేసి, ప్రజలకు కాచిన నీరు తాగేలా అవగాహన కల్పించామని చెప్పారు.ప్రత్యేక వైద్య శిబిరాలు, జీజీహెచ్‌లో వైద్యసేవలు అందుతున్నాయని, నీటి నమూనాలపై మరిన్ని పరీక్షలు జరుపుతున్నామని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ, 91549 70454 నంబర్‌తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం బాధితుల ఆరోగ్యం నిలకడగా ఉందని, డయేరియాతో మరణాలు సంభవించలేదని ఆయన స్పష్టం చేశారు. తాగునీటి పైపులైన్ లను ప్రత్యేక బృందాలతో పరిశీలిస్తున్నట్లు చెప్పారు.డయేరియా కేసుల గణాంకాలు (11 సెప్టెంబర్ సాయంత్రం 5 గంటల వరకు)మొత్తం కేసులు: 102చికిత్సలో ఉన్నవారు: 48 డిశ్చార్జ్ అయినవారు: 54

## వేంపెంట గ్రామ ఎస్.జ్యోతి పార్థివ దేహానికి నివాళులు అర్పించి,ఆమె కుటుంబానికి సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి. నాగేశ్వరరావు తరపున 5వేలు ఆర్థిక సహాయం అందించిన నాయకులు



**పాములపాడు సెప్టెంబర్ 11 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడు మండలంలోని,వేంపెంట గ్రామంలో టిడిపి మహిళా కార్యకర్త కమలక్షమ్మ కుమార్తె సిరివాటి జ్యోతి(32)మృతి చెందిన విషయం తెలుసుకొని మాజీ సర్పంచ్ టేకూరి.రామ సుబ్బమ్మ , సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు ల ఆదేశాల మేరకు, ఆయన తరపున తెలుగుదేశం పార్టీ నాయకులు పూలమాల వేసి, నివాళులు అర్పించి 5000/- రూపాయలు ఆర్థిక సాయం అందించారు. అనంతరం వారు కుటుంబ సభ్యులను ధైర్యంగా ఉండాలని మీకు అన్ని విధాలుగా తోడుగా వుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బోనపల్లె సత్యరాజ్,మాజీ ఎంపీటీసీ శివకుమార్, సుబ్బరావు, చిన్నస్వామి ఆచారి, బోనపల్లె.వినయ్, డీలర్ మధు, నాగేశ్వర నాయక్, యువరాజు, సిరిగిరి ప్రసాద్, బోనాల.భాస్కర్,జీవన్న, లక్ష్మణ్ నాయక్, మేడం సుంకన్న,శ్రీను, నాగరాజు, శ్యామరాజు, దారా.కిరణ్, సుందరాజు, తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాల వివాహాలకు ఆర్థిక సాయం అందజేత

### నగర మేయర్ వసీం చేతులమీదుగా లబ్ధిదారులకు సరుకుల పంపిణీ



**అనంతపురం (కార్పొరేషన్), సెప్టెంబర్ 11, (రిపబ్లిక్ న్యూస్):** నగరంలో ఉన్న ముగ్గురు ముస్లిం కుటుంబాలలో వివాహ కార్యక్రమానికి గరీబ్ కా దర్ద్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వివాహ వేడుకలకు సంబంధించి సరుకులను అందించారు. ఈ కార్యక్రమానికి నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం ముఖ్యఅతిథిగా హాజరై వారికి ఆయన చేతులమీదుగా అందజేశారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో గతంలోనూ అనేక కార్యక్రమాలను చేపట్టి ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తున్నారని వారి సేవలను ఆయన కొనియాడారు. నేటి సమాజంలో ఇతరులకు సేవ చేయడంలో ఎంతో మంచి కార్యమని వివరిస్తూ ఇలాంటి కార్యక్రమాల్ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఇసాక్, జిలాన్, మసూద్ ఖాన్, సాదిక్, షౌకత్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్రం కొరకై పోరాడిన బోధనపు నటరాజ్ కు ఇందిరమ్మ ఇల్లు



**రాయికల్ పట్టణం, సెప్టెంబర్ 11.( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం నాడు నిరాశ నేడు ఉత్సాహం అల్లీపూర్ గ్రామానికి చెందిన బోధనపు నటరాజ్ అనే నేను తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎన్నో వేదికల మీద ధూంధాం కార్యక్రమాలలో పాటలు పాడి, ఆటలు ఆడి ఉద్యమంలో తనా వంతు పాత్ర పోషించడం జరిగింది గత ప్రభుత్వంలో కళా కారునిగా సాంస్కృతిక సారధి గా ఉద్యోగం రాకపోగా, ఈ ప్రభుత్వంలో అర్హత కలిగి ఉండి కూడా ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకాకా పోగా సొంత కల నెరవేరక పోయింది విషయాన్నీ రాయికల్ మండల మాజీ కో ఆప్షన్ మెంబర్ యం.ఏ. మోఖీద్ ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లగా ఎమ్మెల్యే స్పందించి నాకు ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయించారు మంజూరు పత్రాన్ని ఈరోజు ఎమ్మెల్యే చేతుల మీదుగా తీసుకోవడం చాలా సంతోషంగా భావిస్తున్న. నా సమస్యను ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకువెళ్లిన మోఖీద్ కు అలాగే వెంటనే స్పందించి నాకు ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయించిన ఎమ్మెల్యే కు నా కుటుంబ సభ్యుల తరపున ఉద్యమ వందనాలు

# గల్ఫ్ కార్మికునికి గల్ఫ్ కార్మికుల భరోసా

## గల్ఫ్ వి. వి. రావుపేట్ సంఘం 57.001 ఆర్థిక సాయం



**మల్లాపూర్ సెప్టెంబరు 12 (రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం వేంపల్లి గ్రామానికి చెందిన కండెల గంగాధర్ తన భార్య అంజలి కాన్సర్ తో చనిపోవడంతో వి. వి. రావుపేట్ గల్ఫ్ కార్మిక సంఘం సభ్యులు 57,000 ? ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఒకరికి ఒకరం భరోసానివ్వడం చాలా గొప్ప విషయం అని వి.వి రావుపేట్ గల్ఫ్ సంఘం నాయకులు తెలిపారు.అలాగే ఈ సంస్థ ఏర్పడిన నుండి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఎంతో మందికి భరోసా, గల్ఫ్ కార్మికలకు అవగాహనా కల్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో వి వి రావుపేట గల్ఫ్ కార్మిక సంఘం సభ్యులు పెనుకుల అశోక్ ఆరెల్లి మహేష్, విష్ణు మచ్చర్ల అదిరెడ్డి, నారాయణ గౌడ్.రఘుపతి. నలిమేల ప్రసాద్. శేఖర్. కొడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 15న విజయవాడలో లేబర్ కమిషనర్ ఆఫీస్ ముట్టడి

### -నిర్మాణ కార్మికుల పిలుపు




**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, సెప్టెంబర్11 (రిపబ్లిక్ న్యూస్)**

నిర్మాణ కార్మికుల సంక్షేమబోర్డు ను పునరుద్ధరించి, సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 15న విజయవాడలో రాష్ట్ర లేబర్ కమిషనర్ ఆఫీస్ ముట్టడికి %జ×ుఖ% పిలుపునిచ్చింది.ఎన్టీఆర్ జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు కార్మికులందరూ పనిబంద్ చేసి పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

ప్రస్తుతం రాష్ట్రంలో 25 లక్షలకు పైగా నిర్మాణ కార్మికులు పని చేస్తుండగా, 18 లక్షల మంది వెల్ఫేర్ బోర్డులో నమోదు అయ్యారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం జారీ చేసిన మెమో 1214తో సంక్షేమ పథకాలు నిలిచిపోయాయని, ఎన్నికల హామీ ప్రకారం తెలుగుదేశం ప్రభుత్వం వెంటనే బోర్డును పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని యూనియన్ డిమాండ్ చేసింది.

# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఎస్సీ. ఎస్టీ. బీసీ. మైనార్టీల కళలను చిదిమేస్తుంది

### : బహుజన సమాజ్ పార్టీ పుంగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ వసంతపల్లి సురేష్




**చౌడేపల్లి ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్) సెప్టెంబర్ 11**

పుంగనూరు నియోజకవర్గం బహుజన్ సమాజ్ పార్టీ ఇంచార్జ్ వసంతపల్లి సురేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి వైద్య విద్యను ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థుల నుంచి దూరం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కుట్ర పూర్వకంగా చర్యలు తీసుకున్నారని అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థులు డాక్టర్లు కావాలన్నా కళ కలగానే మిగిలిపోతుంది. రిజర్వేషన్లు రాజ్యాంగబద్ధంగా రావలసిన హక్కులు కూడా కోల్పోతున్నారు. ఉద్యోగ అవకాశాలు దూరం అవుతున్నాయి. పి పి పి దానం లంచాల కోసం తమ సామాజిక వర్గ అభివృద్ధి కోసమే అమలు చేస్తున్నారు”అని ఆయన తీవ్రంగా విమర్శించారు. తాజాగా కూటమి ప్రభుత్వం పది మెడికల్ కళాశాలను ప్రైవేటుపరం చేయాలా క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం దారుణమని పుంగనూరు నియోజకవర్గం ఇన్చార్జి వసంతపల్లి సురేష్ మాట్లాడారు”ప్రజల ఆస్తులు 63 సంవత్సరాల పాటు ప్రైవేట్ వ్యక్తులకు లీజుకివ్వడం, మెడికల్ సీట్లు కోట్ల రూపాయలకు అమ్ముకోవడం జరుగుతోంది. మంత్రి నారాయణ వంటి ప్రవేట్ విద్యాసంస్థలు నడిపే వారికి మెడికల్ కళాశాలలను దార దత్తం చేయడానికే ఈ కుట్ర”అని ఆయన ఆరోపించారు

# షుగర్ ఫ్యాక్టరీ పై అఖిలపక్ష సమావేశం ఒక డ్రామా

### బిజెపి జగిత్యాల జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రాజకొండ యాదగిరి బాబు



**మెట్టుపల్లి - సెప్టెంబర్ 11, రిపబ్లిక్ న్యూస్:-**

మెట్ పల్లి పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షుగర్ ఫ్యాక్టరీ పై రౌండ్ టేబుల్ సమావేశం ఒక డ్రామా అని గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు బి ఆర్ ఎస్ నేతలు ఎందుకు తెరిపించలేకపోయారని ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఫ్యాక్టరీని తెరిపించడంలో ఎందుకు డ్రామాలాడుతుందని ప్రభుత్వం వేసిన మంత్రి శ్రీధర్ బాబు కమిటీ ఉత్తదేనా కమిటీ కాలయాపనకేనానని కమ్యూనిస్టు పార్టీలు ఎన్నడన్న షుగర్ ఫ్యాక్టరీ గురించి ప్రభుత్వాన్ని నినదీశారా కార్మికుల గురించి ఏనాడైనా ఉద్యమాలు చేశారని కాంగ్రెస్ బిఆర్ఎస్ కమ్యూనిస్టులు రైతులను మోసం చేయడం తప్ప ఫ్యాక్టరీని తెరిపించే విషయంలో చిత్తశుద్ధి లేదని స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఫ్యాక్టరీ పేరుతో ఒక డ్రామా ఆడటం తప్ప చెరుకు రైతులను మోసం చేయడమే మరి లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే షుగర్ ఫ్యాక్టరీని తెరిపించాలని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వానికి చేతకాకుంటే కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయండి తెరిపించే బాధ్యత ఎంపీ ధర్మపురి అరవింద్ తీసుకుంటారని అన్నారు రైతుల కోసం కేవలం బిజెపియే ఉద్యమాలు చేస్తుంది షుగర్ ఫ్యాక్టరీ విషయంలో బిజెపి చేసే పోరాటాలకు మద్దతు తెలుపాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రాచకొండ యాదగిరి బాబు జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాస్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఏలేటి నరేందర్ రెడ్డి నిజాంబాద్ పార్లమెంట్ కో కన్వీన గుంటుక సదాశివ్ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొనికెల నవీన్ బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి సుంకేటి విజయ్ తదితర నాయకులు పాల్గొన్నారు

# పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కూన గోవర్ధన్





**మెట్టుపల్లి, సెప్టెంబర్ 11, రిపబ్లిక్ న్యూస్:-**

ఈ రోజు మెట్టుపల్లి మండలం ఆరపేట గ్రామంలో జాతీయ సేవా పథకం లో భాగంగా పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ మరియు పశువైద్య కళాశాల కోరుట్ల వారి అధ్వర్యంలో ఉచితంగా పశువైద్య శిబిరాన్ని కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ దాసరి శ్రీనివాస్, మెట్టుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ కూన గోవర్ధన్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆవులు, గేదెలకు చూడి పరీక్షలు, గర్భకోశ వ్యాధి చికిత్సలు, పొదుగు వాపు వ్యాధి మరియు అనారోగ్యం ఉన్న గొర్రెలు, మేకల్లో చికిత్స అందించడం అలాగే పేడ పరీక్షల ద్వారా వ్యాధి నిర్ధారణ చేసి నట్టల నివారణ మందులు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో మెట్టుపల్లి మండల పశువైద్యాధికారి డాక్టర్ కొమ్మెర మనీషా పటేల్, ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ సుష్మ, ప్రొఫెసర్లు డాక్టర్ సునీల్ ఆనంద్, డాక్టర్ విశాల్, డాక్టర్ సురేష్, డాక్టర్ రవికాంత్ పశువుల్లో వర్షాకాలంలో వచ్చే వ్యాధులు, నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పశువైద్య సహాయక సిబ్బంది రమణయ్య, రమాదేవి,ఆఫీస్ సబర్డినేట్ దిలీప్,మోహన్ గ్రామస్తులు, పాడిరైతులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్ల ఖాతాల్లో 5 కోట్లు జమ కూటమి ప్రభుత్వ శుభవార్త



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, సెప్టెంబర్11 (రిపబ్లిక్ న్యూస్)**2014%-%19 మధ్య నరేగా నిధులతో జగ్గయ్యపేట నియోజకవర్గంలో నిర్మించిన సిమెంట్ రహదారుల బకాయిలు తీర్చబడ్డాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సుమారు ?5 కోట్లు కాంట్రాక్టర్ల ఖాతాల్లో జమ అయ్యాయి.ఈ సందర్భంగా గుత్తేదారులు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్యను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# 02 లక్షల ఎల్ఓసి అందజేసిన జువ్వాడి నర్సింగరావు

**కోరుట్ల టౌన్, సెప్టెంబర్ 11 (రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని 16,వ వార్డులో నివాసం ఉంటున్న బయనగిరి రాములు అనే వ్యక్తి గత కొంతకాలంగా రక్త నరాల వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ మధ్యకాలంలో ఆయన కొన్ని రక్తనాళాలు పనిచేయకపోవడంతో నడుము భాగం నుండి పాదాల వరకు రక్తము సరిగ్గా అందకపోవడంతో కాళ్లకు ఇన్ఫెక్షన్స్ అవుతుంది. తను ఆసుపత్రిలో వ్యాధి నివారణ కోసం చూపించగా, ఐదు ఆరు లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. పేదరికంలో ఉన్న రాములు కుటుంబం ఏమి చేయాలో తెలియక జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగారావును తాజా మాజీ కౌన్సిలర్ బలిజ పద్మ రాజారెడ్డిలతో కలిసి వెళ్లి వివరించారు. వెంటనే స్పందించిన జువ్వాడి నరసింహారావు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ 02 లక్షలు ఎల్ఓసిని అందజేశారు. ఈ సందర్భంగా రాములు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ వైద్యం చేయించుకోలేని పరిస్థితిలో దేవుడు లాగా నర్సింగరావు తమకు రూ 02 లక్షల సహాయం చేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగారావు, జువ్వాడి కృష్ణారావు, పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ లకు వారు కృతజ్ఞతలు తెలిపారు.



VEMULA SRINIVASULU, LLM., MBA.,
O.S.D. TO CHIEF MINISTER
GOVERNMENT OF TELANGANA

Room No.3, 6th Floor, Dr.B.R.Ambedkar Telangana Secretariat Hyderabad. Ph.No. 040-23450466 Fax No. 040-23459944

CHIEF MINISTER'S OFFICE

Lr. No.9720/CMRF-LOC/2025, Dated:10-09-2025

To
The Director,
M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82.

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82 towards treatment of individuals-Reg.

Ref:- 1. Letter from the SRI SRINIVAS AADI, Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP, dt.:09-09-2025

@@@

The Hon'ble Chief Minister desires that the treatment of Bynagiri Ramulu, S/O Lalaiah, H.No.1-5-22/25, JAGITAL to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.2,00,000/-(Rupees Two Lakh Only) to undergo left iliac angioplasty and stenting.

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment.

With best wishes,

Yours sincerely,

(Vemula Srinivasulu)

Copy to:
SRI SRINIVAS AADI,
Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP
Copy to:
Bynagiri Ramulu,
S/O Lalaiah,
H.No.1-5-22/25, JAGITAL

Note:- This letter does not require physical signature and this certificate can be verified by scanning QR code printed on this letter.

# వృధాగా పోతున్న మంచినీళ్లు పట్టించుకోని అధికారులు





**చౌడేపల్లి సెప్టెంబర్ 11 రిపబ్లిక్ న్యూస్ :**

మండలంలోని పెద్దయల్లకుంట్ల గ్రామపంచాయతీ చిప్పిలవారి పల్లి నందు ప్రజలు తాగునీటి కోసం కటకటాలాడుతుంటే అదికారులేమో నిమ్మకు నీరెత్తినట్లు ఉంటే బోర్ వేసి ఏడాది గడిచిన ఇప్పుడు వరకు పైపులైన్ వేయకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.మంచినీటి సమస్య పైన గ్రామపంచాయతీ కార్యదర్శి నీ వివరణ అడగ్గా ప్రస్తుతం నేను ట్రైనింగ్ లో ఉన్నానని, వచ్చిన వెంటనే తయారు చేయిస్తానని ఆయన తెలియజేశారు. అయితే అప్పటి వరకు ప్రజలు మంచినీళ్లు ఏకా అవసరం పడుతారా అని గ్రామస్థులు ఆవేదన వ్యక్తంచేశారు. కావున వెంటనే సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

# రాజరాజేశ్వరిపేటలో నియంత్రణలో డయేరియా కేసులు పరిస్థితి : కలెక్టర్ జి.లక్ష్మీశ

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, సెప్టెంబర్11 (రిపబ్లిక్ న్యూస్)**

విజయవాడలో ప్రస్తుతం 41 మందికి చికిత్స అందుతుండగా, అందరి పరిస్థితి నిలకడగా ఉంది. ఆరోగ్యం మెరుగుపడటం తో ఇప్పటి వరకు 22 మందిని డిశ్చార్జ్ చేశారు. ఆర్.ఆర్.పేట లో ప్రత్యేక వైద్యాధికారులతో 24%ఇ%7 వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ముందు జాగ్రత్త చర్యగా కుళాయి నీటి సరఫరా నిలిపి, 15 ట్యాంకర్ల ద్వారా తాగునీటి పంపిణీ చేస్తున్నారు. డయేరియా కేసులపై కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ (91549 70454) ప్రారంభించారు. రెవెన్యూ, వివిధ శాఖల జిల్లా అధికారుల తో ప్రత్యేక బృందాలు సమన్వయంతో పనిచేస్తున్నాయి. ఆర్.ఆర్.పేటలో ప్రతి ఇంటిని ప్రత్యేక బృందాలు పర్యవేక్షిస్తున్నాయి.

# సోషల్ మీడియా కో ఆర్డినేటర్ నవీద్ ను సత్కరించిన జువ్వాడి నర్సింగరావు



**కోరుట్ల టౌన్, సెప్టెంబర్ 11 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గా నియమితులైన సందర్భంగా యం.ఏ. నవీద్ ను కోరుట్ల నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు గురువారం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, ఉపాధ్యక్షులు యం ఏ నయీమ్, 21 వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి యండి. రిజ్వాన్ పాషా, డిస్టిక్ మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ వసీమ్, డైరెక్టర్ వాసీద్, 02 వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముజబీత్, నజీబ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఖయ్యూం, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతిపురం మండలంఎంపీడీవో కి కలసి,శాంతిపురం మండల వైఎస్సార్సీపి నాయకులు సమస్యలు తెలియజేయడం జరిగినది



**శాంతిపురం రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 11**

శాంతిపురం మండలంలో పలు పంచాయతీ సమస్యలు గురించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శాంతిపురం మండలం,ఎంపీపీ వసుంధర కోదండ రెడ్డి ఎంపీడీవో గారితో కలిసి సమస్యల గురించి తెలియజేయగా మరియు ఈ కార్యక్రమానికి మండల లో ఉన్నటువంటి ఎంపీటీసీ సర్పంచ్ లు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఎంపీడీవో గారికి తెలియజేయడం జరిగినది

# రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు తప్పకుండా కల్పిస్తాం

**ఇది ఓర్వలేక ప్రభుత్వంపై ఇష్టానుసారంగా తప్పుడు వార్తలు రాస్తున్నారు**

**నిబంధనల మేరకే సంస్థలకు భూముల కేటాయింపులు జరుగుతున్నాయి**

**అసత్య వార్తలు రాసినంత మాత్రాన అభివృద్ధిని అడ్డుకోలేరు**

**మీడియా సమావేశంలో మాట్లాడిన రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్**



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 11)**
తమ ప్రభుత్వంలో రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు తప్పకుండా కల్పిస్తామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. అమరావతిలోని సచివాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఏపీఐఐసీ ద్వారా ఇష్టానుసారంగా పలు సంస్థలకు భూములు కట్టబెట్టేస్తున్నారని ఇటీవలె సాక్షి పేపర్లో కథనాలు రావడంపై మంత్రి టి.జి భరత్ వివరణ ఇచ్చారు. ప్రభుత్వ నిబంధనలను అనుగుణంగానే పరిశ్రమలు పెట్టే సంస్థలకు భూకేటాయింపులు చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సీఎం చంద్రబాబు నాయుడు పరుగులు పెట్టిస్తున్నారన్నారు. 15 నెలల్లో 11 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వం విధానాల వల్ల ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు పెట్టుబడిదారులు ముందుకు రాని పరిస్థితి ఏర్పడితే.. తమ ప్రభుత్వం వచ్చాక పూర్తి అనుకూల వాతావరణం కల్పించి పారిశ్రామికవేత్తలను ఏపీలో పెట్టుబడులు పెట్టేలా ఒప్పిస్తున్నట్లు పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు బ్రాండ్ ఇమేజ్‌తో ఏపీకి వచ్చేందుకు పారిశ్రామికవేత్తలు ఆసక్తి చూపుతున్నట్లు చెప్పారు. రాష్ట్రానికి ప్రాజెక్టులు తీసుకొచ్చేందుకు సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, తమ టీం ఎంతో కష్టపడుతుందన్నారు. ఈ.డీ.బీని గత ప్రభుత్వం తుంగలో తొక్కేసిందని, తమ ప్రభుత్వం వచ్చాక సెట్ చేశామన్నారు. ఒక కంపెనీకి భూములు ఇచ్చేయడం అంత ఈజీగా జరిగిపోదని అందుకు ఎన్నో నిబంధనలు ఉంటాయన్నారు. ఆ కంపెనీ పెట్టుబడి, ఉద్యోగావకాశాలు అన్నింటినీ పరిగణలోకి తీసుకుంటామన్నారు. పరిశ్రమ నిర్మాణం పూర్తి చేసిన తర్వాతనే సేల్ డీడ్ కంప్లీట్ అవుతుందన్నారు.ఇఫ్కో కిసాన్ అనేది కోఆపరేటివ్ సొసైటీ అని తెలిపారు. 5 కోట్ల మంది రైతులు ఈ సొసైటీలో ఉన్నారన్నారు. తమ ప్రభుత్వం తెచ్చిన పార్క్ పాలసీ కింద ఇఫ్కో అప్లై చేసుకోవడం జరిగిందన్నారు. ఇక్కడ 10వేల కోట్ల వరకు పెట్టుబడులు వస్తాయని, దాదాపు 70 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు వస్తాయని తెలిపారు. వేలాదిగా ఉద్యోగాలు వచ్చే ఈ కోఆపరేటివ్ సొసైటీపై అనవసరంగా తప్పుడు కథనాలు రాశారన్నారు. వీటి ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించాలనుకున్నారన్నారు. ప్రజలకు ఎంతో ఉపయోగపడే దీంట్లో తప్పేముందో రాసిన పేపర్, రాయించిన వారు సమాధానం చెప్పాలన్నారు. ఇక హెచ్.ఎఫ్.సి.ఎల్ ఎంతో పెద్ద కంపెనీ అన్నారు. ఈ కంపెనీ టెలికాం, బ్రాడ్ బ్యాండ్, 5జీ సొల్యూషన్స్, స్మార్ట్ సిటీస్, రక్షణ రంగాల్లో దేశీయ, అంతర్జాతీయ స్థాయిలో అగ్రగామిగా నిలుస్తోందని, ఈ కంపెనీకి ఒక ఎకరాన్ని రూ. 7 లక్షల చొప్పున కేటాయించినట్లు తెలిపారు. ఈ కంపెనీ ద్వారా రాయలసీమ ప్రాంతంలో వేలాది మందికి ఉద్యోగాలు వస్తాయన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. ఇక అలీఫ్ లాంటి పెద్ద ఆర్గనైజేషన్ పై ఇష్టానుసారంగా వార్తలు రాశారన్నారు. హైదరాబాద్‌లో 10 వేల మంది ఈ ఆర్గనైజేషన్ కింద పనిచేస్తున్నారన్నారు. కర్నూలుకు వచ్చి పరిశ్రమ పెట్టాలని తాను ఈ కంపెనీ వారికి కోరుతున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కంపెనీకి ప్రభుత్వ నిబంధనల మేరకే భూములు కేటాయించినట్లు చెప్పారు. ఎక్కడా నిబంధనలు అతిక్రమించలేదన్నారు. ఇక వరాహ అక్వా ఫార్మ్‌కు భూకేటాయింపులు చేశారన్న దానిలో ఎలాంటి వాస్తవం లేదన్నారు. వారి సొంత భూమినే ప్రభుత్వం తెచ్చిన ప్రైవేట్ పార్క్ పాలసీ కింద డెవలప్ చేస్తామని ముందుకొచ్చిట్లు చెప్పారు. జె కుమార్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ వారు భూమిని ఎన్.సి.ఎల్.టి నుండి వేలంలో దక్కించుకున్నారన్నారు. ఏపీఐఐసీ భూములు ఇవ్వలేదన్నారు.

గత ప్రభుత్వంలో దెబ్బతిన్న రాష్ట్రం ఇమేజ్‌ను సీఎం చంద్రబాబు నాయుడు సెట్ చేస్తున్నారన్నారు. పారిశ్రామికవేత్తలను ఎంతో ఒప్పించి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేలా తాము కృషి చేస్తున్నామన్నారు. తీరిక లేకుండా సీఎం చంద్రబాబు నాయుడు రివ్యూలు చేస్తున్నారన్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకులు ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకొని వారి పత్రికల్లో ప్రజలకు ఉపయోగపడే వార్తలు రాయించాలన్నారు. లేదంటే వారికి ప్రజలు ఎప్పటికీ విశ్వసించరన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు వెంటనే స్పందించి తప్పుడు వార్తలు రాసే సాక్షి పేపర్, ఛానల్‌ను బ్యాన్ చేయాలని ఆయన కోరారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలను అభివృద్ధి చేసేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఎప్పటికీ తమ కూటమి ప్రభుత్వం కొనసాగితే ప్రజలు కోరుకున్న అన్ని విధాలుగా రాష్ట్రం ముందంజలో ఉంటుందన్నారు.

## ఎంపీ మిథున్ రెడ్డి జన్మదిన సందర్భంగా అభిషేకాలు, పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన వైయస్ఆర్సీపీనాయకులు




**చౌడేపల్లి11 సెప్టెంబరు, రిపబ్లిక్ న్యూస్.**
రాజంపేట పార్లమెంటు పార్లమెంటు సభ్యుడు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి గారి జన్మదిన వేడుకల్లో వేడుకలను జరుపుకున్నారు. ఇందులో భాగంగా పట్టణంలో వెలసి ఉన్న అభిష్టత మృత్యుంజయ స్వామి దేవస్థానం నందు స్థానిక సర్పంచ్ శ్రీరాం భరద్వారా ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చౌడేపల్లి బస్టాండ్ నందు రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి మిద్దింటి కిషోర్ ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి,1000 మందికి అన్నదానం చేశారు. అనంతరం శిబిరం ఏర్పాటు ఈ కార్యక్రమంలో యువ నాయకులు మిద్దింటి కిషోర్ మాట్లాడుతూ వరుసగా మూడుసార్లు గెలుపొందిన రాజంపేట పార్లమెంట్ సభ్యులు మిథున్ రెడ్డి గారు 100 సంవత్సరాలు ఆయురారోగ్యాలతో ఉండాలని కలియుగ దైవం వెంకటేశ్వర స్వామిని, బోయకొండ గంగమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లవేళలా ఆయన పైన ఉండాలని, చౌడేపల్లి మండల వైఎస్ఆర్సిపి తరపున ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల అధ్యక్షులు నాగభూషణం రెడ్డి, వైస్ ఎంపీపీలు సుధాకర్ రెడ్డి, నరసింహ యాదవ్, మాజీ బోయకొండ కమిటీ చైర్మన్ మిద్దింటి శంకరనారాయణ ,మాజీ ఎంపీపీ అంజిబాబు, మాజీ జెడ్పిటిసి సభ్యురాలు రుక్మిణమ్మ, మాజీ సింగల్ విండో అధ్యక్షులు రవిచంద్ర రెడ్డి, కళ్యాణ్ భరత్, పవన్ రాయల్, ఎంపీటీసీ శ్రీరాములు, సర్పంచులు ఓబుల్ రెడ్డి, షంషీర్ భాష, కృష్ణారెడ్డి, లక్ష్మీదేవి బాబు, రఘురాం రెడ్డి, భాగ్యవతి హరినాథ్, సరస్వతమ్మ, ఎక్సో మెంబెర్ సాదిక్ భాష,నాయకులు లడ్డు రమణ, డిష్ సూరి, శంకరప్ప, గ్రంథ మంజునాథ్, సుబ్రహ్మణ్యం, చెంగారెడ్డి,అమర్నాథ్ రాజారెడ్డి ,గిరి ,అల్తాఫ్ ,అనీష్, అనుప్రియ ,సునీత, మునిరాజా తదితరులు పాల్గొన్నారు.

# విధులు నిర్వర్తిస్తున్న ఆర్ అండ్ బి అధికారి పై దాడి

**మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు**

**ఇల్లు ఖాళీ చేయించడానికి వస్తే నిన్ను బతకనివ్వం**



**కర్నూలు ప్రతినిధి సెప్టెంబర్ 11 (రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు పట్టణంలోని బి క్యాంప్ ప్రాంతంలో ప్రభుత్వ విధులను నిర్వర్తిస్తున్న ఆర్ అండ్ బి అధికారిపై దాడి జరిగిన ఘటన స్థానికంగా కలకలం రేపింది.సెప్టెంబర్ 3వ తేదీ సాయంత్రం సుమారు 8 గంటల 15 నిమిషాల సమయంలో బి క్యాంప్ అరోరా నగర్, విజ్ఞాన మందిరం సమీపంలోని మొదటి లైన్ వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రభుత్వ క్వార్టర్స్‌లో అక్రమంగా నివసిస్తున్న వారిని ఖాళీ చేయించాలనే పై అధికారుల ఆదేశాల మేరకు ఆర్ అండ్ బి విభాగంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఆర్.వి. రమణ ఓ ఆటోలో మైక్ ద్వారా ప్రకటనలు చేస్తూ తిరుగుతుండగా ముందస్తు పథకం ప్రకారం జమీలా,సునీత మరికొందరు మహిళలు పురుషులతో కలిసి తను వెళు_న్న ఆటోను అడ్డగట్టి "ఇది మా ఇల్లు,మమ్మల్ని ఎవరు ఖాళీ చేయలేరు" అంటూ వాగ్వాదానికి దిగారు.ఆ తర్వాత ఆగ్రహంతో ఆటోలో ఉన్న మైక్ సెట్‌ను బయటకు తీసి పగులగొట్టారు.అంతటితో ఆగక గుర్తు తెలియని వ్యక్తి దాడి చేసి రమణ తలకు గాయపరచగా,మరికొందరు కాళ్లతో,చేతులతో కొట్టి కిందపడేశారు.దాడి నుండి తప్పించుకున్న రమణ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం, కర్నూలు మూడవ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.విధి నిర్వర్తిస్తున్న ప్రభుత్వ ఉద్యోగి పై దాడి చేసిన జమీలా,సునీత మరియు ఇతరులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

**దాడి చేయడం హేయమైన చర్య**

**ఆర్ అండ్ బి అసోసియేషన్ జనరల్ సెక్రటరీ : కిరణ్**

విధులు నిర్వర్తిస్తున్న మా ప్రెసిడెంట్ ఆర్ వి రమణ పై కక్ష పూరితంగా దాడి చేయడం పిరికి పందల చర్య అని ఇది తన వ్యక్తిగత విషయం కాదని ప్రభుత్వ అధికారుల ఆజ్ఞలు పాటిస్తే దాడి చేసి గాయపరచడం చాలా బాధకరమని దాడి చేసిన జమీల సునీత మరియు మిగతా వారిపై నాన్ బెయిలబుల్ కేసులు కట్టి జైలుకు పంపించాలని లేదంటే మా అసోసియేషన్ తరపున మా ఉద్యోగులు అందరం ఉద్యమిస్తామని ఆయన తెలియచేశారు

# అంబేద్కర్ నగర్ వెంకన్న బాయి పక్కన కాలనీలో సీసీ రోడ్డు వేయాలి

**ఓర్వకల్లుప్రతినిధి, సెప్టెంబర్ 11, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
గురువారంఅంబేద్కర్ నగర్ ,వెంకన్న బాయి ప్రక్కన,కాలనీలో సిసి రోడ్లు వెయ్యాలని మరియు మురుగు నీరుకు పోవడానికి కాలువలు నిర్మించాలని భారత కమ్యూనిస్టు పార్టీ కర్నూలు నగర సహాయ కార్యదర్శి దంభోళం శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ నగర సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ నగర్ కాలనీలో పర్యటన జరిగింది అందులో భాగంగానే ద%శీ%భోళం శ్రీనివాసరావు ఏరియా సమస్యలు చూసి ఈ విధంగా అన్నారు కర్నూలు నగరమునకు సుమారు రెండు కిలోమీటర్ల మాత్రమే ఉంది ఇక్కడ సుమారు 200 కుటుంబాలు నివసిస్తున్నారని ఇక్కడ నిలుస్తున్న వారందరూ కడు పేదవారు వీరిలో ఎస్సీ వారు ఎక్కువ ఉన్నారు. వీరందరూ ప్రజలు కు సంబంధించిన
కొత్తవి మరియు పాతవి వసతి గృహాలు నిర్మించేటప్పుడు వీరు పునాదులు తీయడం గోడ కట్టడం స్లాబులు వేయడం ఇళ్లకుసున్నం కొట్టడం నీటి సౌకర్యం కొరకు కోళాయిలు బిగించడం మరియు ట్రాక్టర్లకు డ్రైవర్లు గా పోయి కర్నూలు చుట్టుపక్కల కట్టడాలు ఎక్కడ జరిగిన అక్కడికి పోయి ఇసుక సిమెంటు ఇటికలు గృహాలకు మరియు అపార్ట్మెంటులకుమొదలగు కట్టడాలకు అవసరాలకు ఉపయోగపడే మెటీరియల్స్ సమయానికి అందించి నిర్మాణానికి



ఉపయోగపడుతూ ప్రభుత్వానికి ప్రత్యక్షంగా పరోక్షంగా కోట్ల రూపాయలు పన్నులు రావడానికి ఉపయోగపడుతూ మొదలగు పనులు చేసుకుంటూ ప్రజల మన్నలను పొందుతూ కుటుంబాలు పోషించుకుంటున్నారు,
వీరు నివసిస్తున్న అంబేద్కర్ నగర్ కాలనీ లో మురుగునీరు సరిగా పోవడం లేదు మరియు రోడ్డు కూడా సరిగా లేదు ఈ మురుగు నీరు అంతా కొన్ని సందర్భాలలో వారు వేసుకున్న కొట్టం లోకి ఇంటిలోకి,చేరడానికి కారణం అవుతుందని వర్షం వచ్చినప్పుడైతే మరీ చాలా ఇబ్బందికరంగా ఉంటుంది . ఇక్కడ నిలిచి ఉన్న నీటి తో వీరు పడుతున్న ఇబ్బందులు చెప్పలేనివి అని కొన్ని సందర్భాలలో త్రాగునీరు కూడా కలుషితం అవుతున్న యి అని మరియు వర్షం వచ్చినప్పుడైతే నీరు ఎక్కువయి ఆ నీటిలో విషపూరితమైన సర్పాలు పురుగులు క్రిమి కీటకాలు చేరి వారు ఉన్న ఇంటిలోకి రావడం జరుగుతుందని మరియు ఈ మురుగునీరు నిలవడం వలన ఇక్కడ దోమలు ఈగలు చేరి ఈ పేద ప్రజలకు మలేరియా డెంగు చర్మ వ్యాధులు రావడానికి కారణం అవుతుందని మరియు వర్షం వచ్చినప్పుడు ఈ మార్గం గుండా నడవడానికి కూడా వీలు కాదు కొన్ని సందర్భాల్లో ఆటోలు కూడా పోవడానికి చాలా ఇబ్బందికరంగా ఉంటుందికనుక అధికారులు ప్రత్యేక చొరవ చూపి దయవుంచి దయచేసి మురుగునీరు పోవడానికి కాలువలు నిర్మించి ఇక్కడ నివసించే ప్రజలు తిరగడానికి పనుల నిమిత్తం ఎక్కడికన్నా పనికి గాని ఆసుపత్రికి గాని స్కూలుకు గాని పెళ్లిళ్లు పేరంటాలు వివిధ పనులకు పోవడానికి రావటానికి రోడ్లు సరిగా లేవు కనుక సిసి రోడ్లు వెయ్యాలని మరియు త్రాగడానికి స్వచ్ఛమైన మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో
%వీ% లచ్చమ్మ డప్పు మాణిక్యం
%వీ% తిమ్మప్ప పద్మావతి యశోద అరుణమ్మ భాగ్యమ్మ కస్తూరి శిరీష మొదలగు వారు పాల్గొన్నారు

# మంత్రి నారా లోకేష్ కృషితో నేపాల్ నుంచి స్వస్థలాలకు తెలుగు ప్రజలు

**ఓర్వకల్లుప్రతినిధి, సెప్టెంబర్11,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
గురువారం తెలుగు వారికి అపద అనే పదం వినబడితే చాలు నన్ను దాటి వారిని టచ్ చేయాలనే విధంగా ఆపదకే అడ్డుగా నిలిచారు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ అని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి గురువారం అన్నారు.
నేపాల్ లో జరుగుతున్న మారణోమంలో తెలుగు వారు ఉన్నారని తెలియగానే ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆ బాధ్యతను మంత్రి నారా లోకేష్ కు అప్పగించడం జరిగిందన్నారు.
వెంటనే నారా లోకేష్ అనంతపురం పర్యటనను రద్దు చేసుకుని, ఉదయాన్నే హుటాహుటిన ఏ పి సచివాలయానికి చేరుకొని, రియల్టైం గవర్నెన్స్ సెంటర్ వార్ రూమ్ ను కమాండ్ కంట్రోల్ రూమ్ గా మార్చి సహాయక చర్యలను వేగవంతం చేశారన్నారు.
నేపాల్ లోని బాధితులతో మాట్లాడి వారికి నారా లోకేష్ ధైర్యం చెప్పారని, ఎక్కడెక్కడ ఉన్నారో లొకేషన్ కోఆర్డినేట్లతో సహా మ్యాప్ సిద్ధం చేయించారన్నారు.
ఢిల్లీలోని ఏపీ భవన్లో అత్యవసర హెల్ప్ సెంటర్ ఏర్పాటు చేయడం, చిక్కుకుపోయిన ప్రజలకు ఆహారం, నీరు, వసతి సదుపాయాలు కల్పించేలా లోకేష్ చూశారని,
మానవీయ స్పందన, తమ ప్రజల పట్ల ప్రభుత్వానికి ఉన్న బాధ్యతను మంత్రి నారా లోకేష్ చాటి చెప్పారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కొనియాడారు.కేంద్ర ప్రభుత్వం అండ, సమన్వంతో ఈ ఆపదలో ఉన్న ఒక్కొక్కరినీ సురక్షితంగా రక్షించడానికి నారా లోకేష్ పక్కా వ్యూహంతో ముందుకు కదిలారని ఆమె వివరించారు.నేపాల్లో జరుగుతున్న అల్లర్లలో చిక్కుకున్న ఆంధ్రప్రదేశ్ కు చెందిన సుమారు 215 తెలుగు ప్రజలను సురక్షితంగా తిరిగి తీసుకురావడంలో మంత్రి నారా లోకేష్ కీలక పాత్ర పోషిస్తున్నారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రశంసించారు.తెలుగువారికి అండగా
ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారికి ఎప్పుడు ఎక్కడ ఆపద వచ్చినా ఆదుకోవడంలో తెలుగుదేశం పార్టీ ముందుంటుందన్న విషయం నారా లోకేష్ ద్వారా మరోసారి స్పష్టమైందని ఆమె అన్నారు.నేపాల్లో తెలుగువారు చిక్కుకున్నారని తెలిసిన మరుక్షణమే అనంతపూర్ పర్యటన రద్దు చేసుకుని ఆగమేఘాల



మీద అమరావతికి వచ్చి ఆఖరి ప్రయాణికుడి వరకు స్వస్థలాలకు తీసుకువచ్చే బాధ్యతలు తీసుకున్నారని,
కంబోడియా సైబర్ స్కామ్ (జూన్ 2025) కంబోడియాలో మోసపూరిత ఉద్యోగ ఆఫర్లతో చిక్కుకున్న మీసాల ఆది బాబు వంటి తెలుగు యువకులను రక్షించడంలో లోకేష్ కృషి మరువలేనిదన్నారు.
నేపాల్లో తెలుగువారు చిక్కుకుంటే వైసీపీ అధినేత జగన్ రెడ్డి నుంచి కనీస స్పందన లేదని, కనీసం మానవతాదృక్పథంతో కూడా వ్యవహరించలేదని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి విమర్శించారు.
గతంలో ఉత్తరాఖండ్ వరదల్లో చిక్కుకుపోయిన తెలుగువారిని తీసుకురావడంలో, గల్ఫ్ దేశాల్లో చిక్కుకుపోయిన వారిని స్వదేశానికి తీసుకురావడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలకపాత్ర పోషించారని, ఇప్పుడు నేపాల్ నుంచి తెలుగువారికి సురక్షితంగా తీసుకురావడంలో తండ్రి చూపిన ఆదర్శ బాటలో నారా లోకేష్ నడిచారని ఆమె పొగిడారు.

# విజయోత్సవ సభ గ్రాండ్ సక్సెస్

**కూటమి పార్టీల సైనికులకు పేరు పేరునా ప్రత్యేక కృతజ్ఞతలు**

**పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**



**శ్రీ సత్య సాయి (ప్రతినిధి), సెప్టెంబర్ 11, (రిపబ్లిక్ న్యూస్ న్యూస్ ):**అనంతపురంలో ఎన్డీఏ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన విజయోత్సవ బహిరంగ సభ గ్రాండ్ సక్సెస్ చేసిన కూటమి పార్టీల సైనికులందరికీ పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ బహిరంగ సభ గ్రాండ్ సక్సెస్ పై మాసినేని గ్రాండ్ లో కూటమి పార్టీల ఆధ్వర్యంలో గురువారం టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, టిడిపి సీనియర్ నాయకులు మాజీమంత్రి గోరంట్ల బుచ్చయ్య చౌదరి ,బిజెపి సీనియర్ నాయకులు ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ,బిజెపి జిల్లా అధ్యక్షులు రాజేష్ జనసేన నుంచి పుట్టపర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ పత్తి చంద్రశేఖర్ తోపాటు ఎంపీలు పార్థసారథి, అంబికా లక్ష్మీనారాయణ , ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్యేలు ,కూటమి పార్టీల నాయకులతో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, ఎమ్మెల్యేలు అమిలీనేని సురేంద్రబాబు, ఎమ్మెస్ రాజు ,దగ్గుపాటి వెంకటప్రసాద్ ,బండారి శ్రావణి, తదితరులు పాల్గొన్నారు. అనంతపురంలో బుధవారం ఎన్ డి ఏ పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ బహిరంగ సభ గ్రాండ్ సక్సెస్ కావడానికి కూటమి పార్టీల కార్యకర్తల కృషే ముఖ్య కారణమని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ తో పాటు రాష్ట్ర మంత్రులు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఎంపీలతో నిర్వహించిన ఎన్ డి ఏ సూపర్ సిక్స్ సభ చరిత్రలో నిలిచిపోతుందని పల్లె సింధూర రెడ్డి వెల్లడించారు. మరి ముఖ్యంగా ఆటో కార్మికులకు దసరా కానుకగా 15000 రూపాయలు వారి ఖాతాలో జమ చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ సభలో ప్రకటించడం పై సీఎం కు ,కూటమి ప్రభుత్వానికి ఆటో డ్రైవర్ల తరపున పల్లె సింధూర హర్షం ప్రకటిస్తూ సీఎం కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా రాయలసీమను రతనాలసీమగా మార్చేందుకు హంద్రీనీవా ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తానని ఈ ఐదేళ్లలో అందుకు తగిన చర్యలు తీసుకొని ఉమ్మడి అనంతపురం జిల్లాను కృష్ణాజిల్లాలతో అన్ని చెరువులను నింపి సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చారన్నారు. మరి ముఖ్యంగా ఈ సభ గ్రాండ్ సక్సెస్ కు ముఖ్య కారుకులైన సత్యసాయి ,అనంతపురం ఉమ్మడి జిల్లాల ప్రజలకు కూటమి పార్టీల కార్యకర్తలకు ఎమ్మెల్యే పల్లె సింధురారెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## జిల్లా నూతన కలెక్టర్ గా ఓ.ఆనంద్

**అనంతపురం (కలెక్టరేట్), సెప్టెంబర్ 11, (రిపబ్లిక్ న్యూస్):**
జిల్లా కొత్త కలెక్టర్ గా ఓ.ఆనంద్ నియమితులయ్యారు. కేరళ , మలప్పురంలో జన్మించిన ఆయన యూనివర్సిటీలో బీటెక్ పట్టభద్రుడయ్యారు. 2016 ఐఏఎస్ బ్యాచ్ కు చెందిన ఆనంద్ కేవలం 24 ఏళ్ల వయస్సులోనే ఐఏఎస్ అయ్యారు. యూపీఎస్సీ పరీక్షలో ఆల్ ఇండియా 33వ ర్యాంక్ సాధించారు. ప్రస్తుత కలెక్టర్ డా. వినోద్ కుమార్ బాపట్ల జిల్లా కలెక్టర్ గా నియమితులయ్యారు.

## బాపూజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ:







**చిత్తూర్ 11సెప్టెంబర్ ( రిపబ్లిక్ న్యూస్ ):**బాపూజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, పెనుమరు మండలం,ఉగ్రనంపల్లి హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్స్ మరియు స్టేషనరీ ఉచితంగా పంపిణీ కార్యక్రమం జరిగినది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెనుమూరు మండల విద్యాశాఖ అధికారులు భాస్కర్ నాయుడు మరియు ఆల్ ఇండియా దళిత రైట్స్ ఫోరం చిత్తూరు జిల్లా అధ్యక్షులు రాజేంద్రనగర్ వి.దామోదరం, మరియు బాపూజీ యూత్ అసోసియేషన్ సెక్రటరీ పి.దొరైకన్నన్ ట్రెజరర్ ఎస్.సురేష్ తో బాటు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన మోడల్ స్కూల్ విద్యార్థులు

## యువశక్తి యూత్ అసోషియేషన్ఆధ్వర్యంలో

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 11 (రిపబ్లిక్ న్యూస్)**



పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని మోడల్ స్కూల్ లో భారత్ పెద్దపల్లి మరియు యువశక్తి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో "ఏక్ పేడ్ మా కె నామ్" (ఒక మొక్క అమ్మ పేరున నాటుదాం) కార్యక్రమం నిర్వహించారు మోడల్ స్కూల్ కి వెళ్లే దారిలో ఇరువైపులా మొక్కలు నాటారు సృష్టిలో మనుషులే కాదు సకల జీవరాసులు వాటి జీవన విధానం ఆనందంగా ఆరోగ్యంగా వెళ్లాలి అంటే కచ్చితంగా కావలసింది స్వచ్ఛమైన గాలి, స్వచ్ఛమైన నీరు. అటువంటి గాలి కలుషితం కాకుండా స్వచ్ఛంగా ఉండాలి అంటే కచ్చితంగా మొక్కలు అనేవి అధికంగా నాటాలి. తద్వారా సకాలంలో వర్షాలు కూడా కురుస్తాయని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఈరవేణి రాజకుమార్ పత్తిపాక యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మహేష్ లు విద్యార్థులకు వివరించారు అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు మరియు ఉపన్యాస పోటీలు నిర్వహించి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో యూత్ కార్యదర్శి సిద్ధార్థ రాహుల్ అనుదీప్ యూత్ సభ్యులు ఇర్ఫాన్ రాకేష్ నితిన్ యువకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సిగరెట్ ప్యాకెట్లో అట్ట ముక్కలు..

## కొత్త తరహా మోసం...!











**తాండూరు సెప్టెంబర్ 11 (రిపబ్లిక్ న్యూస్)** వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గంలో మరొక కొత్త తరహా మోసం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తాండూరు మున్సిపల్ పరిధిలో ఉన్న పాన్ షాప్ లు, దుకాణాలలో ధూమపాన సిగరెట్ ప్యాకెట్లో అట్ట ముక్కలు దర్శనమిస్తున్నాయి.దీంతో సిగరెట్ కొన్నవారు అమ్మినవారు ఆశ్చర్యానికి గురయ్యారు.

**కొనసాగుతున్న దర్యాప్తు విచారణ..:** ఇట్టి విషయంపై సదరు పాన్ షాప్, కిరాణా దుకాణ వాళ్లు సప్లై చేస్తున్న విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లుగా తెలిసింది. ఇంతకీ ఇది ఎక్కడి నుంచి వస్తున్నాయి అనేది తెలియాల్సి ఉందిద

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రైతులకు యూరియా కష్టాలు

## -రాష్ట్ర మాజీ బీసీ కమిషన్ సభ్యుడు ఎన్. శుభప్రద్ పటేల్

**పెద్దేముల్ సెప్టెంబర్ 11 (రిపబ్లిక్ న్యూస్)**



కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క బస్తా యూరియా కోసం రైతులకు కష్టాలు తప్పడం లేదని రాష్ట్ర మాజీ బీసీ కమిషన్ సభ్యుడు శుభప్రద్ పటేల్ ఆరోపించారు.గురువారం పెద్దేముల్ సొసైటీ ముందు రైతులు వర్షంలో యూరియా కోసం క్యూ లైన్ లో నిల్చున్న ఫోటోలను,వీడియోలను సోషల్ మీడియాలో చూసి చలించి పోయారు.ఈ సందర్భంగా గురువారం ఒక ప్రకటన లో రాష్ట్ర మాజీ బీసీ కమిషన్ సభ్యుడు శుభప్రద్ పటేల్ మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు పంటలు పండించుకోవడానికి ఉపయోగించే యూరియా కోసం పడరాని పాట్లు పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.గత ఎన్నికల్లో రైతులు క్యూలైన్ లో నిలబడి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు వేసి గెలిపిస్తే ప్రస్తుతం ప్రభుత్వం రైతులను యూరియా కోసం క్యూలైన్ లో ఒక్క యూరియా బస్తా కోసం వర్షం లో నిలబెట్టడం సిగ్గుచేటని అన్నారు.పెద్దేముల్ సొసైటీ బుధవారం 225 బస్తాల యూరియా వస్తే ఆ యూరియాను తమ పంటల కోసం తీసుకెళ్లడానికి వేల మంది రైతులు సొసైటీ ముందు పడిగాపులు కాయడం కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యానికి పరాకాష్టా అని అన్నారు.గత 10 ఏండ్ల బిఆర్ఎస్ పాలనలో ఏ ఒక్కరోజు కూడా రైతులకు యూరియా కష్టాలు లేవని,కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులకు సరిపడ యూరియా సరఫరా చేయడానికి కూడా చేతకావడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కష్టాలను, రైతులకు అందని యూరియా కష్టాలను చూసి రాష్ట్రంలో ఉన్న రైతులందరికీ సరిపడ యూరియా అందేలా చర్యలు తీసుకొని దేశానికి అన్నం పెట్టే రైతన్నను ఆదుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.

# ఘనంగా మిథన్ రెడ్డి పుట్టినరోజు



**రామకుప్పం రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 11** జరిగినది ఈ కార్యక్రమానికి రామకుప్పం మండల వైసీపీ నాయకులు ఒమండల అధ్యక్షులు బాబు రెడ్డి మాజీ మార్కెట్ చైర్మన్ లలిత మురుగేష్ మాజీ ఎంపీపీ సుబ్రమణ్యం మరియు సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసి పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగినది

# ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ



**చౌడేపల్లి సెప్టెంబర్ 11 రిపబ్లిక్ న్యూస్** :మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చౌడేపల్లి నందు మండలంలోని మోడల్ ప్రైమరీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు తరల్ కార్యక్రమంలో భాగంగా 3,4,5 తరగతులకు సంబంధించిన మెటీరియల్ ను స్టేట్ కోఆర్డినేటర్ గోపి నాయక్ డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు కేశవరెడ్డి తిరుమలమ్మ,తరల్ మండల కోఆర్డినేటర్ మురళి, సి ఆర్ పి సుబ్రహ్మణ్యం, మండల పరిషత్ పాఠశాల గోసుల కురపల్లి,పందిళ్ళపల్లి, పరికిదొన,చౌడేపల్లి మోడల్ ప్రైమరీ పాఠశాలలప్రధానోపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## ఆరోగ్య పర్యవేక్షణ వ్యవస్థకు సంబంధించి

# డ్రోన్ ప్రదర్శనపై ఒక గ్రామంలో డెమో చేయండి

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు ప్రతినిధి సెప్టెంబర్ 11 (రిపబ్లిక్ న్యూస్)**





కర్నూలు ట్రిపుల్ ఐటీ డిఎం విద్యా సంస్థ ఆధ్వర్యంలో రూపొందుతున్న డ్రోన్ ఆధారిత ఆరోగ్య పర్యవేక్షణ వ్యవస్థ తుది దశకు చేరుకున్న నేపథ్యంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకుని డెమో చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.

గురువారం కలెక్టరేట్ లోని తన క్యాంప్ కార్యాలయంలో ట్రిపుల్ ఐటీ డిఎం ఆధ్వర్యంలో రూపొందుతున్న డ్రోన్ ఆధారిత ఆరోగ్య పర్యవేక్షణ వ్యవస్థ కు సంబంధించిన ప్రదర్శనను జిల్లా కలెక్టర్ పరిశీలించారు..

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కర్నూలు ట్రిపుల్ ఐటి డిఎం ప్రొఫెసర్లు, విద్యార్థుల ఆధ్వర్యంలో ఈ వ్యవస్థను రూపొందించడం పూర్తి అయిన నేపథ్యంలో ఒక గ్రామంలో డెమో ప్రదర్శన.చేయాలని అధికారులను ఆదేశించామని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో రోగుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని తక్షణ వైద్య సదుపాయం అందించేందుకు ఈ వ్యవస్థ ఉపయోగపడుతుందన్నారు. ఘటనా స్థలంలోనూ, ఆసుపత్రికి వెళ్తున్న సమయంలోనూ రోగుల పరిస్థితిని వైద్యులు ప్రత్యక్షంగా పర్యవేక్షణ చేసి, వైద్య సేవలు అందించేందుకు ఈ వ్యవస్థ ఎంతగానో తోడ్పడుతుందని కలెక్టర్ తెలిపారు..ఈ వ్యవస్థ వైద్యులు, ఆసుపత్రుల మధ్య రియల్ టైం కమ్యూనికేషన్ నెట్వర్క్ ఏర్పరుస్తుందన్నారు. అత్యవసర హెచ్చరికలు, గ్రీన్ ఛానల్ సమయంలో అంబులెన్స్ కు రూట్ క్లియర్ చేసేందుకు కూడా ఈ వ్యవస్థ ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థను రూపొందిస్తున్న ట్రిపుల్ ఐటీ డిఎం ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ కె కృష్ణ నాయక్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ డా. రవికుమార్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు,రాయలసీమ యూనివర్సిటీ విద్యార్థి ఖాసిఫా అంజుమ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాలతో పల్లె నిద్ర

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 11)**





జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు ఆయా సమస్యాత్మక గ్రామాలలో జిల్లా వ్యాప్తంగా ప్రతి రోజు 6 గ్రామాలలో రాత్రి బస ( పల్లె నిద్ర) కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గ్రామస్తులతో మాట్లాడి ప్రస్తుత పరిస్థితులపై ఆరా తీస్తున్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరైనా గొడవలకు పాల్పడినా, అసాంఘిక కార్యకలాపాలకు జోలికెళ్లినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు.

రోడ్డు ప్రమాదాలు, డబ్బులు ఇస్తే ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పే దళారుల మాటలు నమ్మకూడదని, మహిళలు, బాలబాలికల పై జరిగే నేరాల గురించి , సైబర్ మోసాల బారిన పడకూడదని, అపరిచితుల కాల్స్ మరియు లింకులు క్లిక్ చేయరాదని, బ్యాంకు ఖాతాల ఓటిపిలు ఎవరికి చెప్పకూడదని ప్రజలకు అవగాహన చేస్తున్నారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే 1930 కి కాల్ చేసి సమాచారం అందించాలని ప్రజలకు అవగాహన చేస్తున్నారు.ద్విచక్ర వాహనం నడిపే సమయంలో ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అవగాహన కల్పిస్తున్నారు. వాహనాలు నడిపే సమయంలో మీ పై మీ కుటుంబ సభ్యులు ఆధారపడి ఉన్నారన్న విషయాన్ని గుర్తుంచుకుని రోడ్డు భద్రతా నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ప్రజలకు అవగాహన చేస్తున్నారు.

గ్రామాలలో ఏలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చూసుకునే భాధ్యత పోలీసు అధికారులకు ఉంటుందని, అందుకోసం గ్రామాలలోని ప్రజలు తమ వంతు భాధ్యతగా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు గ్రామాలలోని యువత, ప్రజలు పోలీసులకు సహకరించాలని తెలియజేస్తున్నారు.

అదేవిధంగా యువత చెడు వ్యాసనాలకు లోను కాకుండా మీ కుటుంబాలకు తోడుగా ఉండాలని తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమాలలో గ్రామాలలోని ప్రజలు యువత, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# అడుగంటి పోతున్న పట్టు పరిశ్రమ అభివృద్ధికి కృషి చేస్తాం

### అంబికా లక్ష్మీనారాయణ, ఎంపీ పార్థసారథి

**శ్రీ సత్య సాయి (మడకశిర), సెప్టెంబర్ 11, (రిపబ్లిక్ న్యూస్):**





పట్టణంలోని యాదవ కళ్యాణ మండపంలో గురువారం రాష్ట్రస్థాయి " నా పట్టు - నా అభిమానం" కార్యక్రమన్ని నిర్వహించారు. రాష్ట్రస్థాయి నా పట్టు నా అభిమానం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఎంపీలు పార్థసారథి , అనంతపురం,ఎంపీ సెంట్రల్ సిల్క్ బోర్డ్ మెంబర్ అంబికా లక్ష్మీనారాయణ మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీలు పార్థసారథి, అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కేంద్ర పట్టు పరిశ్రమ శాఖ,రాష్ట్ర పట్టు పరిశ్రమ శాఖ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుండి రైతులు, శాస్త్రవేత్తలు విచ్చేశారు. జపాన్, చైనా, దక్షిణ కొరియా నుండి అధికంగా సిల్క్ ను దిగుమతి చేసుకునేవారమని ప్రస్తుతం దేశంలో పట్టు పెంపకం అధికం కావడంతో 50 శాతం దిగుమతిని తగ్గించామన్నారు బై వోల్టిన్ రకం పట్టు పెంపకంలో ముందు ఉన్నామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ శాస్త్రవేత్తలు పరిశోధనల్లో కనుగొన్నవి రైతు పొలాల్లో కనిపించాలన్నారు. గత ప్రభుత్వం పట్టు పరిశ్రమ శాఖను నిర్లక్ష్యం చేసిందన్నారు. పట్టు పరిశ్రమ శాఖపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో పట్టు పరిశ్రమ రైతులను కలిపి సమస్యలను తెలియజేశామన్నారు. తాను సైతం అసెంబ్లీలో పట్టు పరిశ్రమ సమస్యలపై మాట్లాడానన్నారు. ఇప్పుడు వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో కూడా పట్టు రైతుల సమస్యలపై మాట్లాడుతానన్నారు. రాష్ట్రంలో ఆర్థికంగా ఇబ్బంది ఉన్న పట్టు రైతులకు న్యాయం చేస్తామని తెలిపారు.మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ పట్టు పరిశ్రమ మడకశిరకు పుట్టినిల్లు అని పేర్కొన్నారు. మిల్క్,సిల్క్ వల్ల రైతులు తమ ఆదాయ మార్గాలను పెంచుకోవచ్చన్నారు. అధికారులు పట్టు రైతుల సమస్యలపై ప్రత్యేక దృష్టి ఉంచి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ అసెంబ్లీ సమావేశాలప్పుడు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,ఎంపీలు పార్థసారథి,అంబికా లక్ష్మీనారాయణ లతో పాటు నేను కూడా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కలిసి పట్టు రైతుల సమస్యలను సీఎంకు వివరిస్తామన్నారు.సెంట్రల్ సిల్క్ బోర్డ్ డైరెక్టర్ నారేష్ బాబు మాట్లాడుతూ కేంద్రం నుండి గత సంవత్సరం 36 కోట్లు మంజూరు చేసాం ఇప్పుడు కూడా 30 కోట్లకు ప్రతిపాదన పంపించామని అన్నారు. పట్టు పరిశ్రమను నెంబర్ వన్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. కేంద్రం పట్టు పరిశ్రమకు 750 కోట్లు బడ్జెట్లో నిధులు పెట్టాలని ప్రతిపాదన పంపామన్నారు. అడుగంటి పోతున్న పట్టు పరిశ్రమ శాఖను ఆధునిక టెక్నాలజీ ను రైతులకు చేర్చి పట్టు రైతుల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. బైవోల్టీన్ రకం రైతులకు లాభదాయకమైన పంట అని అన్నారు. రాష్ట్రంలో ఆరు జిల్లాల్లో నా పట్టు నా అభిమానం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సిరికల్చర్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి సదస్సు వల్ల యాంత్రికరణ పద్ధతులలో రైతులకు తెలియజేసి అధిక పట్టు ఉత్పత్తిని సాధించేందుకు రైతులకు దోహదపడుతుందన్నారు. పట్టు రైతుల సమస్యలైన ఇన్సెంటివ్ షెడ్లు నిర్మాణం పెంపకంపై కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు. 16 వేల మంది రైతులకు రాష్ట్రవ్యాప్తంగా 89 కోట్లు పట్టు పరిశ్రమ షెడ్లు నిర్మాణానికి మంజూరు అయినట్లు తెలిపారు. నేత్రికలకు నాలుగు కోట్లు మంజూరైనట్లు తెలిపారు. పట్టు పరిశ్రమ శాఖ అడిషనల్ డైరెక్టర్ అరుణ్ కుమారి మాట్లాడుతూ పట్టు పరిశ్రమ శకటానికి రాష్ట్రంలోనే మొదటి బహుమతి వచ్చిందని ఈ ప్రాంతం పట్టు రైతులు అధికంగా ఉండడం వల్లనే రాష్ట్రస్థాయి సదస్సు ఇక్కడ పెట్టగలిగామన్నారు. కుప్పం, పలమనేరు, మడకశిర తదితర ప్రాంతాలు పట్టుకు పుట్టినిల్లన్నారు. చిన్న,సన్నకార రైతులు పట్టుపై ఆధారపడి ఉన్నారని ఆమె తెలిపారు. పాలకులు రైతులకు ఇచ్చే ఇన్సెంటివ్ గత ఆరు సంవత్సరాలుగా ఇవ్వడం లేదని పట్టు పరిశ్రమ రైతులు దీంతో తీవ్రంగా నష్టపోతున్నారని పట్టు రైతులకు ఇన్సెంటివ్ వచ్చే విధంగా కృషి చేయాలని అన్నారు.



రాష్ట్రవ్యాప్తంగా 30 మంది ఉత్తమ పట్టు రైతులకు సత్కరించారు. పట్టు పరిశ్రమ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పలు స్టాళ్లు రైతులను ఆకట్టుకున్నాయి. పట్టు చీరలు, పట్టు స్వెటర్లు, పట్టుకోట్లు వివిధ రాష్ట్రాల్లో పండే తయారుచేసే పట్టు వస్తువులను ప్రదర్శనలో ఉంచారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు, అధికారులు, ఏడి, హనుమంత రాయప్ప నాయక్, శ్రీనివాస్ మూర్తి, చైర్మన్ గురుమూర్తి, మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు, ఒక్కలిగా చైర్మన్ లక్ష్మీనారాయణ, సింగల్ విండో అధ్యక్షులు,డైరెక్టర్లు, పట్టు పరిశ్రమ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అభీష్టద మృత్యుంజయేశ్వర స్వామి హుండీ ఆదాయం రూ.55116 లు



**చౌడేపల్లి సెప్టెంబర్ 11 రిపబ్లిక్ న్యూస్ :**

మండలం లోని ప్రముఖ పుణ్యక్షేత్రం అభీష్టద మృత్యుంజయేశ్వర స్వామి వారి ఆయలం నందు బుదవారంవారం జరిగిన హుండీ లెక్కింపులో యాభై ఐదువేలా నూట పదహారు రూపాయలు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి కమలాకర్ రావు పేర్కొన్నారు.ఈ హుండి లెక్కింపు లో టెంపుల్ ఇన్స్పెక్టర్ శశికుమార్,ప్రధాన అర్చకులు రాజశేఖర్, శివకుమార్ దీక్షితులు, మహేష్ దీక్షితులు,సిబ్బంది హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కుప్పం నియోజకవర్గంలో గట్టూరు దళితవాడ ఇంటిల్లో వర్షపునీరు

## అధికారులు వెంటనే స్పందించాలి



**శాంతిపురం రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 11**

శాంతిపురం మండలం శివరామపురం పంచాయతీ గట్టూరు గ్రామం లో యుండు ఎస్సీ కాలనీ దళిత కుటుంబాల్లో వర్షాల కారణంగా డ్రైనేజీ వ్యవస్థ లేనందువలన ఇళ్లల్లోకి వరుసపనీరు దూసుకుని వెళు తున్నాయి పట్టించుకునే నాధుడే లేదన్నారు బాధ్యతలు దీనికి సంబంధించిన అధికారులు మరియు అధికార పార్టీ నాయకులు వెంటనే స్పందించి ఈ దళిత వాడనుకు వర్షపు నీటి కట్టెదిట్టం చేయాలని మరియు డ్రైనేజీ వ్యవస్థ కూడా చేయాలని బాధితులు కోరుకుంటున్నారు



ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



# ప్రతి వీధి పరిశుభ్రంగా ఉంచాలి

**- నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్**

**-మైక్రో పాకెట్ల పరిధిలో పారిశుద్ధ్య సిబ్బంది వివరాలు**

**- గార్బేజ్ పాయింట్లు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు**



**కర్నూలు ప్రతినిధి సెప్టెంబర్ 11 (రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు నగరంలోని ప్రతి వీధి పరిశుభ్రంగా ఉంచేందుకు అవసరమైన ప్రణాళికతో ముందుకు వెళ్లాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. గురువారం నగరపాలక కార్యాలయంలో పారిశుద్ధ్య తనిఖీదారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో ఎక్కడా చెత్త కుప్పలు పేరుకుపోకుండా గార్బేజ్ పాయింట్లను పూర్తిగా తొలగించాలని ఆదేశించారు. 16 శానిటేషన్ డివిజన్లలోని 417 మైక్రో పాకెట్ల పరిధిలో పారిశుద్ధ్య కార్మికులు, శానిటేషన్ సెక్రటరీ వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. గృహాల నుండి చెత్తను సరైన సమయానికి సేకరించాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రోగుల వివరాలను డిజిటల్ రూపంలో నమోదు చేసి భద్రపరచాలి

**-నంద్యాల జిల్లా డి ఎం హెచ్ వో ఆర్.వెంకటరమణ.**

**ముగిసిన ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్,ఆరోగ్య మిత్ర కార్యక్రమాలపై వైద్య సిబ్బందికి శిక్షణ శిబిరం.**




**నంద్యాల, సెప్టెంబర్ 11,(రిపబ్లిక్ న్యూస్):**
రోగి వివరాలను డిజిటల్ రూపంలో నమోదు చేసి భద్రపరచాలని, ప్రతి రోగికి ప్రత్యేక అభా ఐడి మరియు ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్స్ తప్పనిసరిగా చేయాలని నంద్యాల జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ ఆర్ వెంకటరమణ వైద్య సిబ్బందికి సూచించారు. ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ మరియు ఆరోగ్య మిత్ర కార్యక్రమాలపై జిల్లాకు చెందిన మెడికల్ ఆఫీసర్స్ స్టాఫ్ నర్స్ లు ఫార్మసిస్టులు ల్యాబ్ టెక్నీషియన్స్ లకు నంద్యాల మెడికల్ కాలేజ్ మీటింగ్ హాల్ లో గురువారం ఏర్పాటుచేసినశిక్షణ కార్యక్రమానికి ఆయన హాజరై సిబ్బందికి సూచనలు చేశారు. వైద్య సిబ్బంది హెచ్ఎంఐఎస్ డేటా ఎంట్రీలో, సీబీఎసి, ఈ ఔషధీ వంటి అంశాలను సమయానుకూలంగా నమోదు చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశానికి ప్రాజెక్టు కోఆర్డినేటర్ జె.కోటిరెడ్డి వైద్య సిబ్బందికి ప్రత్యేక శిక్షణను ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిఎంసి నంద్యాల ప్రిన్సిపల్ డాక్టర్ సురేఖ,డిపిఎమ్ఓ డాక్టర్ కే అంకిరెడ్డి,మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# కళారాధన ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలు



**నంద్యాల, సెప్టెంబర్ 11,(రిపబ్లిక్ న్యూస్):**
కళారాధన సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో, నంద్యాల ఐఎంఏ, లయన్స్ క్లబ్ సంయుక్త నిర్వహణలో రాష్ట్ర సాంస్కృతిక శాఖ సృజనాత్మక సంస్కృతి సమితి సహకారంతో ఈ నెల ఒకటవ తేదీ నుండి నిర్వహిస్తున్న "మాతృభూమికి కళార్చన" పోటీలలో గురువారం చిత్రలేఖనం,హిందీ వకృత్వం పోటీలు నిర్వహించారు. సబ్ జూనియర్,జూనియర్,సీనియర్ విభాగాలలో పలు పాఠశాలల విద్యార్థులు 300 మంది చిత్రలేఖనంలో పాల్గొన్నారు. సామాజిక రుగ్మతలపై చైతన్యం కలిగించే అంశంపై విద్యార్థులు తమ కుంచెలతో వివిధ రంగుల మిశ్రమాలతో స్ఫూర్తిదాయక చక్కటి చిత్రాలు వేసి అబ్బురపరిచే ప్రతిభ చూపారు.హిందీ వకృత్వపు పోటీలో "దేశ రక్షణలో సైనికుల త్యాగ నిరతి" అన్న అంశంపై విద్యార్థులు చక్కటి ఉపన్యాస ప్రతిభ చూపించారు.హిందీ వకృత్వ పోటీలకు కన్నయ్య,రబ్బానీ, లక్ష్మీ దేవి,సుజాత న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, కోశాధికారి అమిదేల జనార్ధన్, కళారాధన కార్య నిర్వాహక కార్యదర్శులు ఎస్ ఆర్ ఎస్ ప్రసాద్, పత్తి రంగ నాథ్ పోటీలను పర్యవేక్షించారు.

**12,13 వ తేదీ లలో క్విజ్ పోటీలు.:**
శుక్ర వారం సీనియర్స్ కు, శనివారం జూనియర్స్ కు క్విజ్ పోటీలు వుంటాయి. ఒక్కో పాఠశాల నుండి ఒక జట్టు ఈ పోటీలలో పాల్గొనవచ్చని వారు తెలిపారు.

# ఆర్ఎంపి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ



**బండి ఆత్మకూరు, సెప్టెంబర్ 11,( రిపబ్లిక్ న్యూస్ ): -**
బండి ఆత్మకూరు మండలం, సంతజుటూరు గ్రామంలో ఆర్ఎంపీ వైద్యుడు పరుశ రామ్ ప్రాథమిక వైద్య కేంద్రాన్ని నారాయణాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ దినేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురువారం ఆయన ఆర్ఎంపి వైద్య కేంద్రాన్ని సందర్శించి అందులో ఆర్.ఎం.పి వైద్యుడు వినియోగించే మెడిసిన్ పరిశీలించారు. అలాగే మెడికల్ స్టోర్ ను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భోజనం గ్రామానికి చెందిన శ్రీనివాసులు అనే వ్యక్తి అనారోగ్యం కారణం చేత ఆర్.ఎం.పి పరశురాం వద్దకు వెళ్లగా ఆయన ఇంజెక్షన్ చేయడం జరిగిందని తెలిపారు.అయితే ఇంజక్షన్ వేసిన తర్వాత వాటి దుష్ప్రభావం వలన అస్వస్థతకు గురయ్యానని బాధితుడు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేయడం జరిగిందన్నారు. చికిత్స కోసం వచ్చే ప్రజలకు ఏవిధమైన చికిత్స అందిస్తున్నారనే అంశం పై ఆరా తీశారు. చికిత్స విధానం, వాడుతున్న మందులు,పరికరాల వాడకం, అధికార అనుమతుల వివరాలు సమగ్రమైన తనిఖీ చేసిన అనంతరం పూర్తి నివేదికలు జిల్లా వైద్యాధికారికి (డీఎంహెచ్ఓ)కు నివేదిక సమర్పించినట్లు వెల్లడించారు.

# 43 కేసులలో పట్టుబడ్డ 1197 అక్రమ మద్యం బాటిళ్లు, 186 లీటర్ల నాటు సారాయి ద్వంశం

**శ్రీశైలం ఇన్స్పెక్టర్ ప్రసాదరావు**






**నంద్యాల క్రైం, సెప్టెంబర్ 11, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు ఆత్మకూర్ డిఎస్పి రామాంజనేయ నాయక్ సూచనల మేరకు నంద్యాల ఎక్సైజ్ ఏఈఎస్ రాముడు, శ్రీశైలం సీఐ ప్రసాదరావు, ఆత్మకూరు ఎక్సైజ్ సీఐ మోహన్ రెడ్డి, సిబ్బంది రఘునాథుడు, బాలకృష్ణ, నాను నాయక్ 2024, 2025 రెండు సంవత్సరాలలో ఇప్పటివరకు శ్రీశైలం పోలీసు స్టేషన్ నందు 43 కేసులు నమోదు చెయ్యడం జరిగింది. ఇందులో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన అక్రమ మద్యం 1197 బాటిళ్లు, 186 లీటర్ల నాటు సారాయిని శ్రీశైలంలోని డంపింగ్ యార్డ్ వద్ద రెవెన్యూ సిబ్బంది పంచాయతీ దారులు సమక్షంలో ట్రాక్టర్ తో తొక్కించి ద్వంశం చేయడం జరిగింది.

# భారీ వర్షాలు.. రోడ్లు పై ప్రవహిస్తున్న వర్షపు నీరు, మురికి నీరు

## ప్రభుత్వం, మున్సిపాలిటీ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజల ఆవేదన



**ఆత్మకూరు, సెప్టెంబర్ 11, (రిపబ్లిక్ న్యూస్):** ఆత్మకూరులో భారీ వర్షాల కారణంగా ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మురికి నీరు పోవడానికి కనీస సదుపాయం కూడాలేవని ఆత్మకూరు వీధులు, మెయిన్ రోడ్లులను మున్సిపాలిటీ వారు పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. గత రెండు మూడు నెలలుగా ఆత్మకూరు మండలంలో తుఫానుల కారణంగా పలుమార్లు భారీ వర్షపాతాలు నమోదయ్యాయి. దీనిలో భాగంగా గత 24 గంటల నుంచి కురుస్తున్నటువంటి వర్షాలకు వీధులలో ఉన్నటువంటి రోడ్లు మెయిన్ రోడ్లు వర్షపు నీటితో నిండి పోయాయి. డ్రైనేజ్ వాటర్ కూడా వెళ్లడానికి వీలు లేని కారణంగా వర్షపు నీరు, డ్రైనేజీ నీరు అంతా కలిసి రోడ్లపైకి, వీధుల్లోకి కొన్నిచోట్ల ఇళ్లల్లోకి కూడా వస్తున్నాయి. దీని కారణంగా ప్రజలు చాలా ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. ప్రజలు – ముఖ్యంగా ఉద్యోగస్తులు, పిల్లలు సామాన్య ప్రజల దైనందిన చర్యలకు ఆటంకం ఏర్పడుతుండే అవకాశం ఉంది. ఇది ఇలాగే కొనసాగితే అనారోగ్య పరిస్థితులను ప్రమాదాలను ఎదుర్కోవలసి వస్తుందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఈ విషయాలను మున్సిపాలిటీ కానీ ప్రభుత్వం కానీ పట్టించుకోవా ఈ పరిస్థితుల నుంచి బయట పడే దారి ఏంటి అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.



# పద్మావతి నగర్ నూతన సిసి రోడ్ ను ప్రారంభించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.

**కాంట్రాక్టర్ పబ్బతి వేణుగోపాల్ ను సన్మానించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.**

**నంద్యాల , సెప్టెంబర్ 11,(రిపబ్లిక్ న్యూస్):?**
నంద్యాల పట్టణంలోని రూ.1.40 కోట్ల తో పద్మావతి నగర్ నూతన సీసీ రోడ్డును మైనార్టీ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ లాంచనంగా పూజలు నిర్వహించి ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్డిఓ విశ్వనాధ్, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న ,ఎంఈ గురప్ప యాదవ్,డి ఇ లు నాగభూషణ్ రెడ్డి,పవన్, రసూల్,ఏఈ హిమబిందు,రాష్ట్ర గిడ్డంగుల శాఖ డైరెక్టర్ నరహరి విశ్వనాథరెడ్డి,అజయ్,టిడిపి నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ మాట్లాడుతూ తక్కువ సమయంలో ఇంత నాణ్యతగా సిసి రోడ్డును నిర్మించడం పిఏవి గ్రూప్ చైర్మన్ కాంట్రాక్టర్ పబ్బతి వేణు



గోపాల్ అభినందనీయమన్నారు. అనంతరం పబ్బతి వేణుగోపాల్ ను మంత్రి ఫరూక్, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న శాలువా కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా పద్దతి వేణుగోపాల్ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణంలో సహకరించిన షాపు యజమానులు, తనకు



అన్ని విధాల సహాయ సహకారాలు అందించిన మున్సిపల్ కమిషనర్ కు, మున్సిపల్ ఇంజనీర్లకు,సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.పట్టణ అభివృద్ధికి ఎల్లప్పుడూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.

# వైద్యులపై దాడుల నిరోధానికి కేంద్ర స్థాయిలో రక్షణ చట్టం ఉండాలి

**: డాక్టర్ ద్వారకనాథరెడ్డి, ఐఎంఏ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు.**

**నంద్యాల, సెప్టెంబర్ 11, (రిపబ్లిక్ న్యూస్):**
ఐఎంఏ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ద్వారకనాథరెడ్డి నంద్యాల వచ్చిన సందర్భంగా ఐఎంఏ నంద్యాల మరియు నంద్యాల చెవి ముక్కు గొంతు వైద్యుల విభాగం నిర్వహించిన కార్యక్రమంలో ఐఎంఏ నంద్యాల తరఫున ప్రముఖ చెవి,ముక్కు, గొంతు వైద్యులు డాక్టర్ ద్వారక నాథరెడ్డిని , ఐఎంఏ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ మధుసూదన రావు,నంద్యాల ఐఎంఏ సభ్యులు ఘనంగా సత్కరించారు. నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మధుసూదన రావు అధ్యక్షతన జరిగిన ఈ


డాక్టర్ ద్వారకానాథ్ రెడ్డి ని సన్మానిస్తున్న డాక్టర్ జి రవికృష్ణ, మరియు ఐఎంఏ సభ్యులు.

కార్యక్రమంలో డాక్టర్ ద్వారకానాథ్ రెడ్డి మాట్లాడుతూ వైద్యులపై, ఆసుపత్రులపై దేశవ్యాప్తంగా తరచూ దాడులు, హింసాత్మక ఘటనలు జరగడం అవాంఛ నీయమని, వీటిని నిరోధించడానికి, వైద్యులు స్వేచ్ఛాయుత వాతావరణంలో వైద్యం అందించడానికి కేంద్ర స్థాయిలో వైద్యుల రక్షణ చట్టం తీసుకురావాల్సిన అవసరం ఉందని అన్నారు. 18 రాష్ట్రాలలో రాష్ట్రస్థాయిలో వైద్యులపై దాడుల నిరోధక చట్టాలు ప్రస్తుతం ఉన్నాయని అయితే వాటిని మరింత బలోపేతం చేయాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో నంద్యాల ఐఎంఏ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ పనిల్ కుమార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐఎంఏ ఉపాధ్యక్షులు డాక్టర్ విజయభాస్కర రెడ్డి, రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ హరిత, నంద్యాల మహిళా వైద్య విభాగం నాయకులు డాక్టర్ నాగమణి, డాక్టర్ నర్మద, డాక్టర్ కల్పన, డాక్టర్ లలిత, డాక్టర్ రవిబాబు, డాక్టర్ జఫరుల్లా, డాక్టర్ వినోద్ , పట్టణ వైద్యులు పాల్గొన్నారు.

# విజిబుల్ పోలీసింగ్ తో ప్రజల భద్రతకు భరోసా

**సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణపై విస్తృత అవగాహన**






**నంద్యాల క్రైం, సెప్టెంబర్ 11, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో విజిబుల్ పోలీసింగ్ ను మరింత బలోపేతం చేయాలని జిల్లా పోలీసు అధికారులకు నంద్యాల జిల్లా ఎస్పీఅధిరాజ్ సింగ్ రాణా ఆదేశించారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతిస్థాయిలో పోలీసుల సాన్నిహిత్యాన్ని పెంపొందించే దిశగా చర్యలు. జిల్లాలో విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా గురువారం పోలీసు అధికారులు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా పోలీసు అధికారులు వారి సిబ్బంది వాహనాల తనిఖీలు చేపట్టి రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచిస్తున్నారు.కార్ల డ్రైవర్లు సీటు బెల్టు వేసుకోవాలన్నారు. సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవింగులకు దూరంగా ఉండాలన్నారు. ముఖ్యంగా మైనర్ డ్రైవింగ్ చేయకుండా తల్లిదండ్రులు తమ పిల్లలపై శ్రద్ధ తీసుకోవాలి. పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రహదారి భద్రత నియమాల ఉల్లంఘనలపై పోలీసులు చర్యలు చేపట్టారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించారు. నేటి డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్నాయి. ఫేక్ లింక్స్, ఓటిపి మోసాలు, సోషల్ మీడియా ద్వారా బ్లాక్‌మెయిల్, బ్యాంకింగ్ మోసాలు, సోషల్ మీడియా వేదికగా వచ్చే మోసపూరిత ఏపీకే ఫైల్ మొదలైన అంశాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని సూచించారు. మహిళల భద్రత, సురక్షిత జీవనం లక్ష్యంగా "శక్తి" మొబైల్ యాప్ పై అవగాహన కల్పించారు,ఈ యాప్ ద్వారా అత్యవసర పరిస్థితుల్లో మహిళలు ఒక్క క్లిక్‌తో పోలీసులకు సమాచారాన్ని అందించవచ్చు,ఇది 24/7 పనిచేస్తుంది. అత్యవసర సమయంలో ఎస్.ఓ.ఎస్ బటన్ నొక్కగానే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం వెళ్లి, ఆపదలో వున్నవారు రక్షించబడతారు. మహిళలు, యువతులు ఈ యాప్‌ను తమ మొబైల్ ఫోన్‌లలో తప్పనిసరిగా డౌన్లోడ్, రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.ప్రతి మహిళ స్వీయ రక్షణకు శక్తి యాప్‌ను వినియోగించాలి.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# సువెన్ ఫార్మా కంపెనీ కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి

**కార్మిక చట్టాలు ఉల్లంఘిస్తూ కార్మికుల శ్రమ దోపిడీకి పాల్పడుతున్న యాజమాన్యం**

**సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే.రాజయ్య**

**సువెన్ కార్మికులందరిని పర్మినెంట్ చేయాలి**

**హక్కుల సాధన కోసం కార్మికులు ఐక్యంగా పోరాడాలి**

**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మానిక్**

**సువెన్ ఫార్మా పరిశ్రమ వద్ద సిఐటి ఆధ్వర్యంలో కార్మికుల ఆందోళన**

**సువెన్ ఫార్మా కంపెనీ కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి**

**కార్మిక చట్టాలు ఉల్లంఘిస్తూ కార్మికుల శ్రమ దోపిడీకి పాల్పడుతున్న యాజమాన్యం**

**సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే.రాజయ్య**

**సువెన్ కార్మికులందరిని పర్మినెంట్ చేయాలి**

**హక్కుల సాధన కోసం కార్మికులు ఐక్యంగా పోరాడాలి**

**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మానిక్**

**సువెన్ ఫార్మా పరిశ్రమ వద్ద సిఐటి ఆధ్వర్యంలో కార్మికుల ఆందోళన**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 11రిపబ్లిక్ న్యూస్**
సూవెన్ ఫార్మా కంపెనీ కార్మికుల న్యాయమైన డిమాండ్లు వెంటనే పరిష్కరించాలని, కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, యాజమాన్యం మొండి వైఖరి విడనాడాలని లిసిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు యూనియన్ అధ్యక్షులు కె రాజయ్యఅన్నారు..
పాశమైలారం పారిశ్రామిక ప్రాంతంలోని సువెన్ ఫార్మా పరిశ్రమ కార్మికుల పరిష్కరించాలని యాజమాన్యం మొండి వైఖరి నిరసిస్తూ సిఐటియు అనుబంధ యూనియన్ ఆధ్వర్యంలో పరిశ్రమ వద్ద రెండు రోజుల పాటు ఆందోళన చేపట్టింది..
ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ సెవెన్ పరిశ్రమ యాజమాన్యం కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తే అవేచ్చగా కార్మికుల శ్రమదోపిడికి పాల్పడుతుందని అన్నారు. కార్మికులు ఏర్పాటు చేసుకున్న కార్మిక సంఘాలను గుర్తించకుండా యూనియన్ తో చర్చలు జరుపకుండా యాజమాన్యం మొండిగా వ్యవహరిస్తోంది అని అన్నారు.. కార్మిక వ్యతిరేక విధానాలు యాజమాన్యం మానుకోవాలని లేనిపక్షంలో పోరాటం తప్పదనే అన్నారు.లిసిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ అతిమేల మానిక్ మాట్లాడుతూ సువెన్ పరిశ్రమలో 20 సంవత్సరాల సినీనటున్న కార్మికులను పర్మినెంట్ చేయడం లేదని అన్నారు.. కనీసం కార్మికులు డ్యూటీ కి వచ్చి బైకులు పెట్టుకోవడానికి కనీసం షెడ్ లేదంటే కార్మికుల పట్ల యాజమాన్యం అనుసరిస్తున్న అర్థమవుతుందని అన్నారు యూనియన్ తో వెంటనే చర్చలు జరిపి వేతన ఒప్పందం చేయాలని, కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని, కార్మికులందరికీ 20 శాతం బోనస్ ఇవ్వాలని ఉచితంగా క్యాంటీన్ ట్రాన్స్పోర్ట్ యూనిఫామ్ షూ డిమాండ్ చేశారు.. లేనిపక్షంలో పోరాటం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్మికుల కోర్కెల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో కిర్బీ యూనియన్ ఆఫీస్ బేరర్స్ తలారి శ్రీనివాస్, లక్ష్మణ్ రావు, సిఐటియు నాయకులు రాజు ఆందోళనకు సంఘీభావంగా మద్దతు తెలియజేశారు. సువెన్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వెంకటేష్ ఉపాధ్యక్షులు చంద్రయ్య సాహయ కార్యదర్శి శ్రీనివాస్ సంయుక్త కార్యదర్శి చంద్రకాంత్ మహాలక్ష్మి నాయుడు నాయకురాలు యాకమ్మ, మంగమ్మ, రేవతి తదితరులు పాల్గొన్నారు..

సూవెన్ ఫార్మా కంపెనీ కార్మికుల న్యాయమైన డిమాండ్లు వెంటనే పరిష్కరించాలని, కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, యాజమాన్యం మొండి వైఖరి విడనాడాలని లిసిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు యూనియన్ అధ్యక్షులు కె రాజయ్య అన్నారు
పాశమైలారం పారిశ్రామిక ప్రాంతంలోని సువెన్ ఫార్మా పరిశ్రమ కార్మికుల పరిష్కరించాలని యాజమాన్యం మొండి వైఖరి నిరసిస్తూ సిఐటియు అనుబంధ యూనియన్ ఆధ్వర్యంలో పరిశ్రమ వద్ద రెండు రోజుల పాటు ఆందోళన చేపట్టింది..
ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ సెవెన్ పరిశ్రమ యాజమాన్యం కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తే అవేచ్చగా కార్మికుల శ్రమదోపిడికి పాల్పడుతుందని అన్నారు. కార్మికులు ఏర్పాటు చేసుకున్న కార్మిక సంఘాలను గుర్తించకుండా యూనియన్ తో చర్చలు జరుపకుండా యాజమాన్యం మొండిగా వ్యవహరిస్తోంది అని అన్నారు.. కార్మిక వ్యతిరేక విధానాలు యాజమాన్యం మానుకోవాలని లేనిపక్షంలో పోరాటం తప్పదనే అన్నారు.
లిసిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ అతిమేల మానిక్ మాట్లాడుతూ సువెన్ పరిశ్రమలో 20 సంవత్సరాల సినీనటున్న కార్మికులను పర్మినెంట్ చేయడం లేదని అన్నారు.. కనీసం కార్మికులు డ్యూటీ కి వచ్చి బైకులు పెట్టుకోవడానికి కనీసం షెడ్ లేదంటే కార్మికుల పట్ల యాజమాన్యం అనుసరిస్తున్న అర్థమవుతుందని అన్నారు యూనియన్ తో వెంటనే చర్చలు జరిపి వేతన ఒప్పందం చేయాలని, కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని, కార్మికులందరికీ 20 శాతం బోనస్ ఇవ్వాలని ఉచితంగా క్యాంటీన్ ట్రాన్స్పోర్ట్ యూనిఫామ్ షూ డిమాండ్ చేశారు.. లేనిపక్షంలో పోరాటం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్మికుల కోర్కెల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో కిర్బీ యూనియన్ ఆఫీస్ బేరర్స్ తలారి శ్రీనివాస్, లక్ష్మణ్ రావు, సిఐటియు నాయకులు రాజు ఆందోళనకు సంఘీభావంగా మద్దతు తెలియజేశారు. సువెన్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వెంకటేష్ ఉపాధ్యక్షులు చంద్రయ్య సాహయ కార్యదర్శి శ్రీనివాస్ సంయుక్త కార్యదర్శి చంద్రకాంత్ మహాలక్ష్మి నాయుడు నాయకురాలు యాకమ్మ, మంగమ్మ, రేవతి తదితరులు పాల్గొన్నారు..

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంనికి ఇసుక పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న

## నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సబ్ కలెక్టర్ ఉమా హారతి







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 11రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గం
నారాయణఖేడ్ మండల పరిధిలోని జుక్కల్ శివారులోనీ వ్యవసాయం మార్కెట్ గోదాం దగ్గర ఈరోజు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేర్చాలని ఉద్దేశంలో భాగంగా అర్హులైన బహు పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు 5 లక్షల రూపాయలను మంజూరు చేయడమే కాకుండా 8 ట్రాక్టర్ల ఇసుకను కూడా అందిస్తున్న సందర్భంగా ఇసుక బజార్ ను ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మరియు నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమ హారతి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన బహు పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇండ్లను ఒక్కొక్క ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణనికి 5 లక్షల రూపాయలతో పాటు 8 ట్రాక్టర్ల ఇసుకను కూడా పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు.నేను ఎన్నో రోజులుగా ఇసుక కొరకు అధికారులను ఎన్నో సార్లు ఇసుక గురించి ప్రస్తవించగా వారు కొంచెం లేట్ చేసిన లేట్ అంటే ఇసుక రవాణా సౌకర్యం లేక లేట్ అయ్యింది కానీ ఇసుకను మా నియోజకవర్గనికి అందించినందుకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారుఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారురాలు ఇసుకను మీ గ్రామ పంచాయతీ కార్యదర్శి గారితో కలిసి అధికారులతో మాట్లాడి మీ సొంత సౌకర్యం అంటే ట్రాక్టర్ కానీ ఇతర వాహనాలను తెచ్చుకొని ఇసుకను తీసుకొని వెళ్లాలని ఎమ్మెల్యే అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఏదైనా మాట ఇచ్చిందంటే ఆ మాటను తప్పకుండా నెరవేర్చడం కాంగ్రెస్ పార్టీ గొప్పతం అని ఎమ్మెల్యే గారు అన్నారు.గత 10 సంవత్సరాల బి ఆర్ ఎస్ హయాంలో డబుల్ బెడ్ రూం ఇళ్ల



పేరుతో ప్రజలను మోసం చేసిందని ఏ ఒక్కరికి కూడా ఒక్క ఇల్లును మన నియోజకవర్గంలో ఇవ్వలేదని ఎమ్మెల్యే అన్నారు కావున కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలను శ్రేయస్సు కోరే పార్టీ అని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఇంత మంచి అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు ఉన్నతాధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# షుగర్ ఫ్యాక్టరీని వెంటనే తెరిపించాలని అఖిలపక్ష నాయకుల డిమాండ్





**మెట్టుపల్లి,సెప్టెంబర్ 11, రిపబ్లిక్ న్యూస్ :**
ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరిని వెంటనే పునరుద్దరించాలని అఖిలా పక్షం నాయకలు డిమాండ్ చేసారు. గురువారం తులా గంగవ్వ ట్రస్ట్ మరియు తెలంగాణ జనసమితి పార్టీ రైతు విభాగం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా సీపీఐ, సీపీఐ ఎమ్మెల్, న్యూ డెమోక్రసీ, బీఆరెస్ పార్టీ, సమాజ్ వాదీ పార్టీ, బీసివైసీ పార్టీల ప్రతినిధులు, చెరుకు రైతు సంఘం, రైతు సంఘాల ప్రతినిధులు, చెరుకు రైతులు పాల్గొని వివిధ తీర్మానాలు ఆమోదించారు. ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ పరిధిలో రైతులు 15 వేల ఎకరాల విస్తీర్ణంలో చెరుకు నాటాలని అందుకు ఫ్యాక్టరీని పునరుద్ధరణకు ప్రభుత్వం తరుపున రైతులకు నమ్మకం కల్పించాలని తీర్మానించారు. ఫ్యాక్టరీ పునరుద్ధరణ కోసం ఏర్పాటు అయిన శ్రీధర్ బాబు కమిటీని జీవన్ రెడ్డి ద్వారా స్థానిక అధికార పార్టీ నాయకుల ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని ఈ నెలలో కలిసి తొందరలో అనగా వచ్చే సీజన్ వరకు పునరుద్ధరణ పనులు ప్రారంభించుటకు వినతి పత్రం సమర్పించి ప్రభుత్వ హామీని అమలు చేయాలని తీర్మానించారు. ఫ్యాక్టరీ పరిధిలో అన్నీ గ్రామాల్లో రైతులని కలిసి చెరుకు నాటడానికి కృషి చేయాలని అలాగే చెరుకు రైతు సంఘాలను ఏర్పాటు చేయాలని తీర్మానించారు. ఈ సమావేశంలో తులా రాజేంధర్ కుమార్, కంతి మోహన్ రెడ్డి, తెలంగాణ జనసమీతి రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు, కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ. మామిడి నారాయణ రెడ్డి, ప్రవీణ్ గోరుమంతుల, చెన్నమననేని శ్రీనివాస రావు, దారిశెట్టి రాజేష్, మారు సాయిరెడ్డి, చెన్న విశ్వనాథం, ముజాహిద్, చింత భూమేశ్వర్, చింతకుంట శంకర్, గుయ్య సాయి కృష్ణ యాదవ్, లింబారెడ్డి, రాజారెడ్డి, ఎలిసే పాపన్న తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతీ శిశు మందిర్ విద్యాలయంలో మాతృ భారతి సమ్మేళనం







**కోరుట్ల టౌన్, సెప్టెంబర్ 11 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లో ఆరెస్సెస్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా గురువారం మహిళలతో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి సుమారు 50 మంది పాఠశాల పోషకులు హాజరయ్యారు. కార్యక్రమంలో ముఖ్యంగా నేటి సమాజంలో తల్లుల పాత్ర, పిల్లలకు సమాజంలో జరుగుతున్న పరిణామాలపై అవగాహన కల్పించడం, పిల్లల ప్రవర్తనకు తల్లులు ఎలా మార్గదర్శకత్వం వహించాలి అనే అంశాలు చర్చించబడ్డాయి.
స్త్రీ మూర్తుల సప్త శక్తుల గురించి, పర్యావరణ పరిరక్షణ, స్వదేశీ వస్తువుల వాడకం గురించి విస్తృతంగా వివరాలు అందించబడ్డాయి. అలాగే తల్లుల బాధ్యతలపై, కట్టు, బొట్టు, వస్త్రధారణ విషయాలపై మాతృ మూర్తులు తమ అభిప్రాయాలు పంచుకున్నారు. ఈ కార్యక్రమం తల్లుల పాత్రపై అవగాహన పెంచుతూ, సమాజం అభివృద్ధికి మహిళల పాత్రను మరింత బలోపేతం చేయడానికి ముఖ్యమైనదిగా నిలిచింది. ఈ కార్యక్రమంలో బండారి కమలాకర్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబ శివరావు, సిద్ధిపేట జిల్లా కార్యదర్శి, మాతృ భారతి ప్రభారి కాటం రవీందర్, కరినగర్ విభాగ్ శైక్షణిక ప్రముఖ్ బాజోజు శ్రీనివాస్ గారు, జిల్లా సహ కార్యదర్శి వనపర్తి చంద్ర మోహన్, పాఠశాల ప్రబంధ కారిణి కార్యదర్శి సభ్యులు: అందె శివ ప్రసాద్, కోశాధికారి నీలి శ్రీనివాస్, కొత్త సందీప్ ప్రధానోపాధ్యాయులు: గోపు వెంకటేష్, ముదిగొండ రాజేశం ప్రబంధ కారిణి సభ్యులు: తాటికొండ విశాల్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి బాజోజు పద్మశ్రీ గంగుల లావణ్య, వాసం రాజమణి తదితరులు పాల్గొన్నారు.ం

# కోరుట్ల సాయిరామ దేవాలయంలో పలు టెండర్లు రద్దు



**కోరుట్ల టౌన్, సెప్టెంబర్ 11 (రిపబ్లిక్ న్యూస్)**
కోరుట్ల పట్టణంలోని శ్రీ సాయిరామ దేవాలయంలో గురువారం కొబ్బరికాయలు పూజ సామాను అమ్ముకునే హక్కు, పూలు, పూలదండలు అమ్ముకునే హక్కు, కొబ్బరి ముక్కలు పోగు చేసుకునే హక్కు, దేవాలయ నాలుగు షెటర్స్ కు సంబంధించిన వేలంపాట నిర్వహించుటకు నోటిఫికేషన్ ఇవ్వగా, టెండర్ దారులు ఎవరూ రానందున ఇట్టి నాలుగు టెండర్ లను రద్దు చేసినట్లు ఆలయ ఈవో కాంతరెడ్డి గురువారం తెలిపారు. మధ్యాహ్నము రెండు గంటలకు బాబా 107,వ పుణ్య తిధికి దేవాలయమునకు అవసరమగు వివిధ సామానుల లోయస్ట్ కొటేషన్ టెండర్ పాటలు నిర్వహించగా, పుణ్యతిధి రోజుకు దేవాలయంనకు అవసరమగు టెంట్లు వంటపాత్రలు సప్లై చేయటకు గాను మారుతి టెంట్ హౌస్ వారు రూపాయలు 60,000/- లోయ స్ట్ కొటేషన్ ఇచ్చి ఇట్టి హక్కు పొందినట్లు, రంగులు, సున్నాలు వేయుటకు గాను 35 వేల రూపాయలకు క్యాత%శీ%ప్రసాద్ పెయింట్స్ అండ్ కలర్స్ వారు తక్కువ కొటేషన్ చేసి ఇట్టి హక్కును పొందినట్లు, దేవాలయంలోనికి అవసరమగు జనరేటర్ లైటింగ్ సౌండ్ సిస్టం సప్లై చేయుటకు గాను మల్లికార్జున లైట్ హౌస్ తక్కువ కొటేషన్ చేసి వారు ఇట్టి హక్కును పొందినట్లు తెలిపారు. అనంతరం హుండీ విప్పి లెక్కించగా 1,50, 823/- గ్రా మిశ్రమ మిశ్రమ వెండి సమకూరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ పర్యవేక్షకులు ఎం.రాజమౌళి, టెండర్ దారులు, దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, పట్టణ పుర ప్రముఖులు, సాయి భక్తులు పాల్గొన్నారు.

## 69 వ ఎస్ జి ఎఫ్ సంగారెడ్డి జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ మరియు సెలక్షన్ పోటీలను ప్రారంభించిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 12రిపబ్లిక్ న్యూస్** నారాయణఖేడ్ నియోజకవర్గంనారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని తాసిల్దార్ గ్రౌండ్ లో ఈరోజు 69 వ ఎస్ జి ఎఫ్ సంగారెడ్డి జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ మరియు సెలక్షన్ పోటీలను ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందుగా ఎస్ జి ఎఫ్ పోటీలను మా నారాయణఖేడ్ నియోజకవర్గం లో నిర్వహించినందుకు ఎస్ జి ఎఫ్ పోటీల నిర్వహణ సభ్యులకు మరియు జిల్లా డీఈవో కి ముందుగా ధన్యవాదాలు ఎమ్మెల్యే తెలిపారు సంగారెడ్డి జిల్లా డీఈవో కి నేను ప్రత్యేకంగా వారిని అడిగి నారాయణఖేడ్ లో ఎస్ జి ఎఫ్ పోటీలు నిర్వహించాలని అడిగాను కానీ వారు జహీరాబాద్ నియోజకవర్గం వారు మరియు పటాన్చెర్ నియోజకవర్గం వాళ్ళు అడుగుతున్నారు అని డీఈవో అనగా నేను లేదు ఎట్టి పరిస్థితుల్లో ఎస్ జి ఎఫ్ జిల్లా స్థాయి పోటీలు నారాయణఖేడ్ నియోజకవర్గం లో నిర్వహించాలని పోటీలకు కావలసిన అన్ని సదుపాయోగాలు స్వయంగా నేను ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే డీఈవో తో అన్ననని వారు కూడా తప్పకుండా నారాయణఖేడ్ లోనే ఎస్ జి ఎఫ్ పోటీలను నిర్వహిస్తామని అన్నారు అని ఎమ్మెల్యే గారు అన్నారు ఎస్ జి ఎఫ్ పోటీల్లో మొత్తం జిల్లాలో 28 మండలాలు పాల్గొంటున్నాయి ప్రస్థుతానికి 27 మండలాలు మన నారాయణఖేడ్ కి వచ్చాయని మిగిలిన ఒక్క మండలం కూడా త్వరలోనే పోటీలో పాల్గొంటుందని ఎమ్మెల్యే అన్నారు.మన నారాయణఖేడ్ నియోజకవర్గానికి ఇండోర్ అవుడోర్ స్టేడియం కూడా మంజూరు అయ్యే స్టేజిలో ఉందని త్వరలోనే ఇండోర్ అవుడోర్ స్టేడియం ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు ఇంత వర్షం లో కూడా విద్యార్థులు క్రీడల కోసం వర్షం సైతం లెక్క చేయకుండా ఇంత ఉత్సాహం తో పాల్గొన్నందుకు విద్యార్థులను ఎమ్మెల్యే అభినందించారు అనంతరం ఎమ్మెల్యే వాలీబాల్ విద్యార్థులను పరిచయ కార్యక్రమంలో పాల్గొనీ వాలీబాల్ పోటీలను ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు ఎస్ జి ఎఫ్ సంగారెడ్డి జిల్లా ఇంచార్జి శ్రీవివాస్, మరియు జిల్లా లోని పలు మండలకు సంబంచిన పి.ఈ.టి లు మరియు వినోద్ పాటిల్ జహీరాబాద్ పార్లమెంట్ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, తాహెర్ అలీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు,రమేష్ చౌహాన్ కాంగ్రెస్ నాయకులు, అశోక్ రెడ్డి %జుఖుఎం% ఛైర్మెన్,శంకర్ ముదిరాజ్, షారూఖన్ యూత్ కాంగ్రెస్ నాయకులు,పాల్గొన్నారు.